చిన్న గొడవ చివరికి ప్రాణం తీసింది

కోవూరు,అక్టోబర్17 ప్రభాతవార్త : ఇళ్ల మధ్య తలెత్తిన తేలికపాటి గొడవలు.. ఒక నిండు ప్రాణం బలి తీసుకునే దాకా వచ్చింది. శాంతియుతంగా చర్చించుకుంటే సమసిపోతే దీనిని ఓ ఇద్దరు సోదరులు మనస్సులో కక్ష పెంచుకుని ఓ యువకుడిని తమ ఇష్టానుసారంగా కర్రలతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచి ఆపై చంపి వేయడమే కాకుండా గోతాములో కుక్కి సమీపంలో ఉన్న పెన్నానదిలో ఆ యువకుడి శవాన్ని గోతాముతో సహా ఆ యువకుడు వాడిన ద్విచక్ర వాహనంతో సహా అందులో పడవేసిన సంఘటన కోవూరు మండలం నేతాజీనగర్ ప్రాంతంలో సంచలనం కలిగించింది. ఈ ప్రాంతానికి చెందిన షేక్. గౌస్ మొహిద్దీన్ (28) అనే యువకుడు ఈ నెల 14వ తేది నుంచి కనబడడం లేదని భార్య సలీమ కోవూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కోవూరు ఎస్సై వెంకటేశ్వరరావు ఈ మిస్సింగ్ కేసుపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఈ విషయం తెలుసుకున్న అదే ప్రాంతానికి చెందిన రాము, ప్రసాద్‌లు గౌస్ మొహిద్దీన్‌ను చంపినట్లు సమాచారం. దీంతో వారిరువురు ఈ విషయాన్ని తండ్రికి చెప్పి పరారీ అయ్యారు. గౌస్ మొహిద్దీన్‌ను కర్రలతో దాడి చేసి చంపి గోతాములో కుక్కి ఆ శవాన్ని ద్విచక్ర వాహనంలో తీసుకెళ్లి పెన్నానదిలో పడవేసినట్లు వారిరువురు తండ్రికి చెప్పారు. దీంతో విషయం తెలుసుకున్న గౌస్ మొహిద్దీన్ బంధువులు రామ్, ప్రసాద్‌లకు చెందిన ఇంటికి ధ్వంసం చేసేందుకు ప్రయత్నించారు. గౌస్ మొహిద్దీన్ తెలుగుదేశం పార్టీకి చెందిన గ్రామ నాయకుడు. ఈ మేరకు కోవూరు పోలీసులు కేసు నమోదు చేసి పెన్నానదిలో మృతదేహం, ద్విచక్ర వాహనం కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఆదివారం రాత్రి కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్సై డి. వెంకటేశ్వరరావులు గౌస్ మొహిద్దీన్ ఇంటికి వెళ్లి ఎటువంటి ఘర్షణలు తలెత్తకుండా గట్టి బందోబస్తు చేపట్టారు.

తిరిగి గుండ్లపల్లినే వరించిన బిజేపి జిల్లా అధ్యక్షపీఠం

నెల్లూరు అక్టోబర్ 17 ప్రభాతవార్త-హరనాథపురం భారతీయ జనతాపార్టీ నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షపీఠాన్ని తిరిగి గుండ్లపల్లి భరత్‌కుమార్‌యాదవ్‌నే వరించింది. ఈమేరకు సోమవారం జాతీయ అధ్యక్షుడు జేపి నడ్డా, రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు ఒక ప్రకటన విడుదల చేశారు. బిజేపి అధ్యక్షునిగా మూడేళ్ళపాటు అవిశ్రాంతంగా పనిచేసిన గుండ్లపల్లి భరత్‌కుమార్ పదవీకాలం వచ్చేనెలతో ముగియనున నేపథ్యంలో తిరిగి గుండ్లపల్లినే కొనసాగించాలని పార్టీ అధిష్టానం నిర్ణయించింది. 2024 వరకు ఆయన పార్టీ అధ్యక్షునిగా కొనసాగనున్నారు. పార్టీ నిబందనల మేరకు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో పార్టీ సంస్థాగత ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా అవి వాయిదాపడడంతో దాదాపు ఉన్నవారినే కొనసాగించేలా బిజేపి అధిష్టానం నిర్ణయించింది.

2024 ఎన్నికలే లక్షం-గుండ్లపల్లి

బిజేపి జిల్లా అధ్యక్షునిగా తిరిగి గుండ్లపల్లినే కొనసాగించాలని నిర్ణయించడంతో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ కార్యాలయంలో ఆయన్ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా గుండ్లపల్లి ప్రభాతవార్తతో మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ జిల్లా అధ్యక్షునిగా కొనసాగించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర అవసరాలను దృష్టిలో ఉంచుకుని పార్టీ బలోపేతానికి తన వంతు శక్తి వంచనలేకుండా కృషి చేస్తానని, రానున్న ఎన్నికలే లక్షంగా పనిచేస్తానని చెప్పారు. జిల్లాలో గ్రామగ్రామాన పర్యటనలు జరిపి కేంద్రప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించడమే కాకుండా పార్టీని మరింత ముందుకు తీసుకెళ్ళే క్రమంలో అందరిని కలుపుకుపోతానని తెలిపారు. మిత్రపక్షం జనసేనతో కలిసి పార్టీ గెలుపుకోసం కష్టపడి పనిచేసేలా కార్యాచరణ రూపొందిస్తానని పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన తనకు తిరిగి అధ్యక్షపదవిని అందించినందుకు జాతీయ, రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లా అధ్యక్షపదవిని చేపట్టిన భరత్‌కుమార్ యాదవ్‌కు ఆపార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

రెవెన్యూ బకాయిలపై దృష్టి సారించాలి

నెల్లూరు అక్టోబర్ 17 ప్రభాతవార్త-హరనాథపురం ఉద్యోగులు రెవెన్యూ బకాయిలు రాబట్టేలా దృష్టి సారించాలని,ఆర్థిక పురోగతి బాగుంటేనే సంస్థ మనుగడ బాగుంటుందని ఆంధ్రప్రదేశ్ దక్షణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ టెక్నికల్ డైరెక్టర్ యన్.వి.ఎస్ సుబ్బరాజు పేర్కొన్నారు. సోమవారం నెల్లూరుకు విచ్చేసిన ఆయన స్థానిక విద్యుత్ భవన్‌లో టౌన్ డివిజన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టౌన్ డివిజన్ పరిధిలో విద్యుత్ అంతరాయాలను నిరోదించేందుకు అధికారులు జాగ్రత్తలు వహించాలన్నారు. లోవోల్టేజ్ సమస్యలు తలెత్తకుండా అవసరమయిన ప్రాంతాలలో అదనపు ట్రాన్స్‌ఫార్మల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ప్రధానంగా సంస్థకు రావలసిన బకాయిలపై ప్రత్యేక దృష్టి సారించాలని, బకాయిలు రాబట్టడం ఉద్యోగుల ప్రథమ భాద్యతగా భావించాలన్నారు. డి లిస్టులను పరిశీలించడం జరిగిందన్న ఆయన అన్ని విభాగాల్లో టౌన్ డివిజన్ ముందంజలో ఉందని అభినందించారు. డివిజన్ పరిధిలో సర్వీసులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి అవసరమయితే కొత్త సబ్ డివిజన్‌కు ప్రతిపాదనలు పంపాలన్నారు. అడిషనల్ లోడులను గుర్తించాలని, విద్యుత్ చౌర్యం జరగకుండా తనిఖీలు నిర్వహించాలనారు. 33కెవి, 11కెవి లైన్‌లపై నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. వినియోగదారులకు మెరుగైన సేవలందించేందుకు రానున వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని లైన్‌లపై ఉన్న చెట్టుకొమ్మలను తొలగించాలని, ట్రాన్స్‌ఫార్మర్స్ మెయింటెనెన్స్ తప్పనిసరిగా చెయాలనారు. అసిస్టెంట్ ఇంజనీర్లు ఫీల్డ్‌కు వెళ్ళి వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలని, అందుకు అనుగుణంగా అవసరమయిన చర్యలు చేపట్టాలనారు. విద్యుత్ ప్రమాదాలను నివారించాలన్నారు. ఈసమావేశంలో పలువురు ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ పంచాయితీల విద్యుత్ బకాయిలను వెంటనే చెల్లించాలి

కొడవలూరు అక్టోబర్ 17 ప్రభాతవార్త : కొడవలూరు మండలోని, గ్రామ పంచాయితీలలోని ఎ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ విద్యుత్ బకాయిలు వెంటనే చెల్లింపులు చేయవలసిందిగా కొడవలూరు మండలంలోని నార్తురాజుపాలెంలోని గండవరం విద్యుత్ సబ్‌స్టేషన్ ఎఇ మోగిలి రాములు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అయన కొడవలూరు మండలంలోని. గ్రామ పంచాయితీలో గల విద్యుత్ బకాయిలు మొత్తం 13 కోట్ల రూపాయలు ఉన్నాయి అని, ఇందులో మేజర్ పంచాయితీలు 4కోట్ల రూపాయిలు, మైనర్ పంచాయితీల 9కోట్ల రూపాయులుగా విద్యుత్ బకాయిలు ఉన్నట్లు తెలియజేశారు. కమీషనరు, పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి కార్యాలయము , అంధ్రప్రదేశ్, గుంటూరు వారి మరియు సూపరింటెండింగ్ ఇంజనీరింగ్, ఆపరేషన్ సర్కిల్ ఎ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ విద్యుత్ భవన్ టెలికాన్ఫరెన్స్ అదేశాలు అనుసారం, కార్యాలయపు లేఖ ఆర్.ఓ.సి నెం. 2884/2017ఎ13, తేది. 29.07.2022 మరియు 22.8.2022 ప్రకారం గ్రామ పంచాయితీల సర్దుబాటు కాబడిన 15వ ఆర్థిక సంఘాల నిధుల నుంచి 50% సిసి చార్జిలు నిమిత్తం చెల్లించవలసిందిగా అదేశించియున్నారు అని తెలిపారు. ఈ గ్రామ పంచాయితీల విద్యుత్ బకాయిలను చెల్లింపు విషయంలో మండల ఎంపిడీఓ, ఇఓపిఆర్‌డి, గ్రామ కార్యదర్శులు సహకరించవలసిందిగా మండల విద్యుత్ శాఖ ఎఇ మోగిలి రాములు కోరారు.

ఆత్మకూరులో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పరామర్శ

ఆత్మకూరు,అక్టోబర్17,ప్రభాతవార్త: ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పట్టణంలోని పలువురిని సోమవారం పరామర్శించారు. పట్టణంలోని 14వ వార్డు కౌన్సిలర్ పొడమేకల పెంచలయ్య యాదవ్ ఇటీవల ప్రమాదానికి గురయ్యారు. దీంతో ఆయన్ను పరామర్శించారు. అల్లారెడ్డి చంద్రారెడ్డి ఇటీవల మృతిచెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం విద్యుత్ ఉద్యోగి మేకల వినయ్ ఇటీవల ప్రమాద వశాత్తు మృతిచెందడంతో వారి కుటుంబాన్నిపరామర్శించారు.మాజీ కౌన్సిలర్ దోర్నాదుల సురేష్‌బాబు తండ్రి మృతిచెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. చిల్లకూరు రమణారెడ్డి తల్లి మృతిచెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి తనప్రగాఢసానుభూతిని అందజేశారు.వైఎస్ఆర్‌సిపినాయకులు పాల్గొన్నారు.

నవంబరు 2న జెడ్పీ సర్వసభ్య సమావేశం

నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 17 ప్రభాతవార్త జిల్లాపరిషత్ సర్వసభ్య సమావేశం నవంబరు 2న జిల్లాపరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో జరుగుతుందని జెడ్పీ సీఈఓ చిరంజీవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో వ్యవసాయశాఖ, జలవనరులశాఖ, ట్రాన్స్‌కో, ఐసీడీఎస్, పంచాయితీరాజ్ ఇంజనీరింగ్‌శాఖ, ఆర్‌డబ్ల్యుఎస్, విద్యాశాఖ, వైద్యఆరోగ్యశాఖ, గృహనిర్మాణశాఖలపై సమీక్ష జరపడంతోపాటు జిల్లాలో ప్లాస్టిక్ ఫ్లెక్సీల నిషేదంపై చర్చించడం జరుగుతుందన్నారు. సమావేశానికి జిల్లాపరిషత్ సభ్యులు, అందరు ప్రజాప్రతినిధులు-అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని సీఈఓ ఆ ప్రకటనలో సూచించారు.

వ్యవసాయరంగానికి అండగా రాష్ట్ర ప్రభుత్వం

నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 17 ప్రభాతవార్త వ్యవసాయ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా వుంటోందని..ఈ రంగానికి మరింత ఊతమిస్తూ సాగునీటి-వ్యవసాయరంగాలను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు పేర్కొన్నారు. డాక్టర్ వైఎస్ఆర్‌రైతుభరోసా-సీఎంకిసాన్ పథకానికి సంబంధించి వరుసగా నాల్గవ ఏడాది రెండవవిడత నగదు జమ చేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నంద్యాలజిల్లా ఆళ్లగడ్డలో ప్రారంభించగా నెల్లూరులోని వ్యవసాయ పరిశోధనాస్థానంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కలెక్టర్, జెడ్పీచైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని 2,10,468 మంది రైతుకుటుంబాలకు రూ. 88.35 కోట్ల రూపాయల మెగా చెక్కును వారు లబ్దిదారులకు అందజేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ప్రకటించిన క్యాలండర్ మేరకు నిర్దేశించిన విధంగా రైతుభరోసా పథకంలో భాగంగా ప్రభుత్వం అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఏటా రూ. 13,500 రూపాయలు అందజేయడం జరుగుతోందన్నారు. సీజన్‌కు ముందుగానే అందజేస్తున్న ఈ నిదులు రైతులు పంటలు సాగుచేసుకొనేందుకు పెట్టుబడిగా ఉపయోగపడ్తాయన్న కలెక్టర్ ఇక దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా స్థానికంగా రైతుల అవసరాల తీర్చేలా రైతుభరోసాకేంద్రాలు ఏర్పాటుచేసిన ప్రభుత్వం విప్లవాత్మకమైన మార్పుకు నాందీ పలికిందన్నారు. జిల్లాలో రూ. 300 కోట్లలో 536 రైతుభరోసాకేంద్రాల భవనాలు నిర్మించుకోవడం జరిగిందని,,ఈ-క్రాప్ నమోదు ప్రక్రియ జిల్లాలో పటిష్టంగా జరుగుతోందన్నారు. అదేవిధంగా జిల్లాలో జరుగుతున్న భూముల రీ-సర్వే కార్యక్రమంలో భాగంగా రైతులకు శాశ్వత భూరికార్డులు అందజేయడం జరుగుతోందన్నారు.

పారదర్శకతతో కూడిన పాలన

కార్యక్రమంలో పాల్గొన్న జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ-జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌రెడ్డిలు మాట్లాడుతూ అభివృద్ధి ఒకవైపు..సంక్షేమం మరోవైపు అమలుచేస్తూ రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి పారదర్శకమైన పాలన అందిస్తున్నారన్నారు. వ్యవసాయరంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ..రైతులకు ప్రభుత్వం అండగా వుంటోందన్న వారు ఇందులో భాగంగానే వరుసగా నాల్గవ ఏడాది రైతుభరోసా పేరుతో రైతులకు పంటలను సాగుచేసుకొనేందుకు పెట్టుబడి నగదు అందజేయడం జరుగుతోందన్నారు. 2019 నుండి ఇప్పటివరకు ఈ పథకం ద్వారా రూ. 25,971 కోట్లు నేరుగా రైతుల ఖాతాలలో జమ చేయడం అభినందనీయమన్నారు. వ్యవసాయశాఖ జేడీ సుధాకర్‌రాజు, డిప్యూటీ డైరక్టర్ శివన్నారాయణతోపాటు జిల్లాలోని అందరు ఏడీలు, ఏఓలు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలన

ముత్తుకూరు,అక్టోబర్17,ప్రభాతవార్త: ముత్తుకూరు మండలంలోని నేలటూరు ప్రాంతంలో నిర్మించివున్న ఎ.పి జన్‌కో పవర్‌ప్రాజెక్టుకు సంబందించి మూడవయూనిట్‌ను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంబిస్తారని ఎ.పిజెన్‌కో ఎం.డి శ్రీధర్ సోమవారం జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు,ఎస్.పి విజయరావు,ఎ.పి జెన్‌కో సి.ఇ నాగరాజుతో కలసి సభాప్రాంగణాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా జెన్.కో మేనేజింగ్ డైరెక్టర్ బి.శ్రీధర్ మాట్లాడుతూ సి.ఎం చేతుల మీదుగా మూడవ యూనిట్ ప్రారంభించేందుకు ఆయన రావడం జరుగుతుందని ఈనేపద్యంలో మూడవ యూనిట్ పరిధిలో వున్న సిబ్బంది కోర్టర్స్ సమీపంలో వున్న హెలిపాడ్,బహిరంగసభ,వేదిక స్తలాలను నిర్మాణంలో వున్న పైలాన్‌ను కూడా పరిశీలించడం జరిగిందన్నారు.

మత్యకారేతర పేకేజినికూడా పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.ఇప్పటికే అదికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీచేశామన్నారు.

ఈకార్యక్రమంలో ఎస్.ఇలు వెంకటేశ్వరరావు, మధుసూదనరావు, జగన్నాదమ్, చౌదరి,ఆర్.డి.ఒ మలోలా, తహసిల్‌దార్ మనోహర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో పన్నులు చెల్లించి సహకరించండి

నెల్లూరు కార్పొరేషన్, అక్టోబరు 17, ప్రభాతవార్త: నెల్లూరు నగరపాలక సంస్థకు చెల్లించాల్సిన పన్నులను సకాలంలో చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని కమిషనర్ డి.హరిత కోరారు. కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన వేదికలో ముందుగా డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం ద్వారా ఉదయం 9:30 నుంచి 10:30 గంటల వరకు ప్రజల సమస్యలను ఫోన్ ద్వారా తెలుసుకుని సంబంధిత అధికారులకు కమిషనర్ సూచనలు జారీ చేశారు. అనంతరం ప్రజల నుంచి నేరుగా వినతిపత్రాలను స్వీకరించి గడవు లోపు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గత వారం స్పందనలో వచ్చిన అన్ని సాధారణ సమస్యలను పరిష్కరించామని కమిషనర్ తెలిపారు. టౌన్ ప్లానింగ్ విభాగం సంబంధించి ఎక్కువ సమస్యలు అందుకున్నామని, కుక్కలు, పందుల బెడదను వీలున్నంత వరకు త్వరగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు. నవంబరు నుంచి ప్లాస్టిక్ ఫ్లెక్సీ ప్లాస్టిక్ సైన్ బోర్డులను నిషేదిస్తున్నామని, ఫ్లెక్సీల తయారీ, రవాణా, వాడకం, ప్రదర్శనలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. స్పందన వేదికలో డయల్ యువర్ కమిషనర్ ద్వారా 22, కార్యాలయం వేదికగా 32 విజ్ఞప్తులను అందుకున్నామని, గడువు లోపు పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళికలు చేపట్టామని, అన్ని ప్రధాన డ్రైను కాలువల్లో పూడికతీత పనులు చేస్తున్నారని తెలిపారు. దోమల నివారణకు ఫాగింగ్, ఆయిల్ బాల్స్, పిచికారీలతో పాటు మురుగునీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకుంటామని కమిషనర్ వెల్లడించారు. అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన అవసరం

నెల్లూరురూరల్, అక్టోబరు17 ప్రభాతవార్త ట్రాఫిక్ నిబందలనపై అవగాహన అవసరమని డిఎస్పీ ఎమ్.ఎ సుభాన్ తెలిపారు. సోమవారం నగరంలోని మెడికవర్ హాస్పటల్ ఆధ్వర్యంలో ట్రామాడే సందర్భంగా ప్రజ లకు అవగాహనా సదస్సును జాతీయ రహదారి చింతారెడ్డిపాళెం కూడలి వద్ద నిర్వ హించారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ, తరచుగా జరుగుతున్న ప్రమాదాలను చిన్న జాగ్రత్తలు పాటించడం ద్వారా నివారించవచ్చన్నారు. హెల్మెట్ ధారణపై అపోహలను విడనాడాలన్నారు. సీట్‌బెల్ట్, హెల్మెట్ వాడడం వల్ల ప్రమాదాల్లో ప్రాణాపాయాన్నుంచి తప్పించుకోవచ్చన్నారు.. ట్రాఫిక్ సిఐ నాగేశ్వరమ్మ మాట్లాడుతూ, నిర్లక్యం కారణంగా తమతో పాటూ ఎదుటి కుటుంబం దెబ్బతింటుందన్నారు. నేటి యువత అనవసరంగా అతి వేగంగా ప్రయాణించడం వల్ల ప్రమాదాలు తరచుగా జరుగు తున్నాయన్నారు. ప్రజలకు అవగాహన కల్పి స్తోన్న మెడికవర్ యాజమాన్యాన్ని అభినందించారు. వెన్నెముక శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ కుమార్‌బాబు గోల్డెన్ అవర్ ప్రాధాన్యతను వివరించారు. మోకీలు చికిత్సా నిపుణులు డాక్టర్ శశిధర్ మాట్లాడుతూ, అతివేగం వల్ల యువత ప్రమాదాల్లో చిక్కుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. నరాల వైద్య నిపుణులు డాక్టర్ గంగపట్నం దినేష్ అత్యవసర వైద్య విధానాలను వివరించారు. అత్యవసర విభాగాధిపతి డాక్టర్ చైతన్య మాట్లాడుతూ, ప్రమాదాల్లో ప్రాథమిక వైద్యాన్ని తెలిపారు. సెంటర్‌హెడ్ డాక్టర్ గణేష్ నా గిరెడ్డి మాట్లా డుతూ, ఆరోగ్య భద్రత స్కీంను విని యోగించుకోవాలని కోరారు. ప్లేకార్డులను ఆవిష్క రించారు.వైద్యులు బిందుశ్వేత,సాహిత్యరెడ్డి, రీజనల్ మార్కెటింగ్ హెడ్ ఉదయభాస్కర్ పాల్గొన్నారు.

లింగేశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు

విడవలూరు అక్టోబర్ 17 ప్రభాతవార్త విడవలూరు మండలం వెలగలమ్మ గుంటలో వెలసియున్న శ్రీశ్రీశ్రీ శాంభవీ సహిత స్వయంభు లింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల కోరికలు తీరుతుండడంతో ఆప్రాంతంలోని ప్రజలు స్వామి వారిపైన అపారనమ్మకం. ఆలయ ధర్మకర్త కృష్ణస్వామి ఆద్వర్యంలో ప్రతి దినం శివునికి పూజలు జరుగుతాయని తెలిపారు.అలాగే ప్రతి సోమవారం అభిషేకం, భజన మరియు అన్నదాన కార్య క్రమం జరుగుతుందని తెలిపారు. కార్తిక మాసంలో ప్రత్యేకంగా ప్రతి ఉదయం రెండు రకాల ప్రసాదాలు రాత్రి దీపాలంకరణ పౌర్ణమినాడు లక్షదీపాలకంరణ ఘనంగా జరుగుతాయని ఆలయ ధర్మకర్త, పూజారి కృష్ణ స్వామి తెలిపారు. అన్నదాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.అన్నదాన కార్యక్రమానికి ఉభయకర్తలుగా అన్నారెడ్డిపాలెం గ్రామానికి చెందిన వాసి కిరణ్‌కుమార్ వ్యవహరించారు.

రోగి వద్దకే వెళ్లి వైద్య సేవలందించండి

నెల్లూరు అక్టోబర్ 17, ప్రభాతవార్త-వైద్యం ప్రతి పిహెచ్‌సీలో ఇద్దరు మెడికల్ అధికారులు ఉంటారని ఒకరు ఆయా ప్రాంత గ్రామాల్లో తిరుగుతూ అనారోగ్యంతో బాధపడుతున్న వారిని గుర్తించి వారికి అక్కడే వైద్య సేవలను అందించాలని రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ నోడల్ అధికారి ఎం.శ్రీనివాసులు ఆదేశాలు ఇచ్చారు. సోమవారం నగరంలోని సంతపేటలో ఉన్న డీఎంహెచ్ఓ కార్యాలయానికి ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ఆధ్వర్యంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్టు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఒక మెడికల్ అఫీసర్ పిహెచ్‌సీలో ఓపి చూస్తారని రెండో అధికారి ఫీల్డ్ చేయాలన్నారు. అప్పుడు ప్రజల దగ్గరకి వెళ్ళి వైద్య సేవలు చేస్తే రోగాల బారినుండి త్వరగా కోలుకోవడమే కాకుండా, ఆ ప్రాంతంలో సీజనల్ వ్యాధులు ఏమైనా ప్రభలుతున్నాయానే విషయాన్ని గుర్తించవచ్చన్నారు. తద్వారా వ్యాధుల బారినపడకుండా ఆ ప్రాంతవాసులను కాపాడవచ్చన్నారు. గ్రామ సచివాలయాలలో ప్రజలందరికీ ప్రైమరీ ట్రీట్మెంట్ సీహెచ్ఓ, ఎఎన్ఎం, ఆశాలు వైద్య సేవలు అందిస్తారన్నారు. ప్రతి గ్రామ సచివాలయంలో వీరి ముగ్గురి పేర్లు, ఫోన్ నంబర్లు డిస్ప్లేలో పొందుపరచాలన్నారు. హెల్త్ క్లినిక్‌లో ఉదయం 9 నుండి సాయంత్రం 4 గంటల వరకు హెల్త్ స్టాఫ్ అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ నెల 21 తారీఖున ఈ ప్రోగ్రామ్ లాంచ్ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటప్రసాద్, డాక్టర్ దయాకర్, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ చంద్రశేఖర్, డెమో శ్రీనివాసరావు, 104 జిల్లా కోఆర్డినేటర్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

కందుకూరు,అక్టోబర్17,ప్రభాతవార్త: కందుకూరు పట్టణంలో వివిధ ప్రాంతాల్లో సిబ్బంది సహాయంతో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ ఎస్.మనోహర్ తెలిపారు.సోమవారం స్పందన కార్యక్రమంలో వచ్చిన వినతులను స్వీకరించి పరిశీలించి కొందరికి పరిష్కారం చూపారు.మొత్తం 16అర్జీలు వచ్చాయని,వాటిలో కొన్ని పరిష్కరించి నట్లు వెల్లడించారు.తదనంతరం సిబ్బందితో మాట్లాడుతూ పట్టణంలో ఇటీవల కురిసిన చిన్నపాటి వర్షాలకు వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్న చోట్లు గుర్తించి వెంటనే పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ఆదేశించారు.ముందస్తు చర్యలలో భాగంగా మురుగు కాలువన శుభ్రపరచడం,బ్లీచింగ్ చల్లడం,దోమల నివారణ మందును వినియోగించడం చేయాలని చెప్పారు.రాబోయే రెండు నెలలపాటు పారిశుద్ధ్యం పనులపై శ్రద్ధ వహించాలని విజ్ఞప్తి చేశారు.

ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించలేదు

కందుకూరు,అక్టోబర్17,ప్రభాతవార్త: ఈ ఏడాది ఇంటర్ విద్యార్థులకు ఇప్పటివరకు పాఠ్యపుస్తకాలు అందించలేదని ఎస్ఎఫ్ఐ నాయకులు విమర్శించారు.జిల్లా మొత్తం అనేక ప్రాంతాల్లో ప్రభుత్వ కళాశాలలు విద్యార్థులకు పుస్తకాలు ఇవ్వకపోవడం ప్రభుత్వ వైఫల్యం అని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు అన్నారు.సోమవారం టిఆర్ఆర్ ప్రభుత్వ కళాశాలకు వచ్చారు.విద్యార్థినీ విద్యార్థులతో మాట్లాడారు.మొదటి,రెండవ సంవత్సరం విద్యార్థులకు పుస్తకాలు ఇవ్వలేదని పలువురు ఇబ్బందులు పడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వ ఎస్సీ బాలికల వసతి గృహంలో 170మంది ఉన్నారని,వారికి మౌళిక వసతులు ఇంకా కల్పించకపోవడం దారుణమన్నారు.సాంఘీక సంక్షేమశాఖ అధికారులు స్పందించి మౌళిక సదుపాయాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో ఎం,శ్రీహర్ష,సాల్మన్‌రాజు,సాగర్,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం ద్వారా అన్ని సమస్యలకు పరిష్కారం



గుడ్లూరు,అక్టోబర్17,ప్రభాతవార్త: సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలందరికీ సమస్యల పరిష్కారానికి సులభతరమని శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి అన్నారు.సోమవారం గుడ్లూరు మండలం స్వర్ణాసిపురం గ్రామంలో ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి హాజరైయ్యారు.ఉదయం 7:30గంటలకే గ్రామానికి చేరుకుని గ్రామంలో విస్తృతంగా పర్యటించారు.సమస్యలను అడిగి తెలుసుకున్నారు.లబ్ధిదారుల జాబితాను తీసుకుని ప్రతి గడపకు వెళ్లి వారిని పలకరించి ఈ మూడేళ్లలో ప్రభుత్వం నుంచి అందిన సహాయం గురించి వివరించారు.గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు అధికారులను పురమాయించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి పులి రమేష్,ఎంపిడివో దీపిక, ఎస్సై శివారెడ్డి,గుడ్లూరు మండల వైసీపి నాయకులతో పాటు స్థానిక సర్పంచ్,ఎంపిటిసి సభ్యులు,గ్రామ వైసీపి నేతలు హాజరైయ్యారు.

పూర్వవిద్యార్థుల ఆర్థికసాయం

అనంతసాగరం,అక్టోబర్17,ప్రభాతవార్త: అనంతసాగరం మండలం సోమశిల లోని హిల్‌కాలనీకి చెందిన అక్బర్ ఇటీవల మృతిచెందిన విషయం తెలిసిందే. అక్బర్ 10వ తరగతి 97-98 బ్యాచ్ కావడంతో వారి స్నేహితులు పూర్వ విద్యార్థులు అక్బర్ కుటుంబానికి 72వేల రూపాయలు ఆర్థికసహాయం అందజేశారు. ఈసందర్భంగా పూర్వ విద్యార్థి జె.నారాయణ మాట్లాడుతూ తమ స్నేహితులందరూ కలసి అక్బర్ కుటుంబానికి ఆర్థికసహాయం అందించారని, సహకరించిన మిత్రులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో పూర విద్యార్థులు మునీఫ్, జీవన్, వసంత తదితరులు పాల్గొన్నారు .

19,20తేదీల్లో గడపగడపకు మన ప్రభుత్వం

అనంతసాగరం,అక్టోబర్17,ప్రభాతవార్త: ఈనెల 19,20తేదీల్లో అనంతసాగరం మండలంలోని బొమ్మవరం గ్రామంలో శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటారని మండలాధ్యక్షురాలు పి.సంపూర్ణమ్మ తెలిపారు .సోమవారం మండల కేంద్రమైన అనంతసాగరంలోని మండలపరిషత్ కార్యాలయంలో గడపగడపకు మన ప్రభుత్వంపై అగ్రహారం సచివాలయ అధికారులు , వాలంటీర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె గ్రామంలోని సమస్యలపై ముందస్తుగా అవగాహన కలిగి ఉండాలని ఆమె అధికారుల, వాలంటీర్లను ఆదేశించారు.

రిజిస్ట్రేషన్ల లక్ష్యాల్ని అధిగమించాం

అల్లూరు, అక్టోబరు 17 ప్రభాతవార్త: అల్లూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం 2022 మొదటి అర్ధ సంవత్సరానికి రిజిస్ట్రేషన్ శాఖ వారు నిర్దేశించిన లక్ష్యాల్ని అధిగమించామని సోమవారం అల్లూరు సబ్ రిజిస్ట్రార్ వంశీకృష్ణ తెలిపారు. అల్లూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం 2022 అర్ధ సంవత్సరానికి 2 కోట్ల 10 లక్షల రూపాయల లక్ష్యం సాధించాల్సి వుండగా 2.67 కోట్ల రూపాయలు రాబట్టిందని చెప్పారు.ఈ మేరకు 127.5 శాతం ప్రగతి సాధించి జిల్లాలోనే అల్లూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ప్రథమ స్థానంలో నిలిచిందని తెలిపారు. దీనికి అల్లూరు కార్యాలయ సిబ్బంది ఎంతగానో సహకరించారని ఆయన తెలిపారు. రాబోయే రెండో అర్ధ సంవత్సరానికి రిజిస్ట్రేషన్ శాఖ వారు నిర్దేశించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు.

నిధుల మళ్ళింపుపై లోతుగా విచారణ

నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 17 ప్రభాతవార్త: నెల్లూరులోని జిల్లా పౌరసరఫరాలసంస్థలో జరిగిన నిధుల మళ్లింపుపై లోతుగా విచారణ జరిపించాలని రాష్ట్ర రైతు సంఘాల సమాఖ్య అధ్యక్షులు చిరసాని కోటిరెడ్డి రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్‌చైర్మన్ నాగిరెడ్డికి లేఖ వ్రాశారు. కార్యాలయంలోని ఓ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి చేతివాటం చూపి రూ.కోట్లాది రూపాయలు దారి మళ్ళించడం విస్మయానికి గురిచేస్తోందన్న ఆయన రైతులకు ధాన్యం డబ్బులు చెల్లించకపోతుండడం..ధాన్యం తోలిన రవాణాఛార్జీలు ఇవ్వకపో తుండడం. .మిల్లర్లకు మిల్లింగ్‌ఛార్జీలు ఇవ్వకపోతుండడం..ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్టర్లకు బకాయిలు వుండడం, గోదాములకు అద్దెల బకాయిలు ఇవన్నీ పక్కనబెట్టి ఒక చిరుద్యోగి ఇంత పెద్ద ఎత్తున నిధులు మళ్ళించడం జీర్ణించుకోలేకపోతున్నామన్నారు. భారీస్థాయిలో నిధులు పక్కదారిపడితే జిల్లాస్థాయి. .జోనల్‌స్థాయి. .రాష్ట్రస్థాయి అధికారులు ఏం చేస్తున్నారని ఆ లేఖలో ప్రశ్నించిన చిరసాని కోటిరెడ్డి కేవలం రెండున్నర సంవత్సరాలకు సంబందించిన జరిగిన ఆడిట్‌లోనే ఇంత స్కామ్ బయటపడితే సదరు ఉద్యోగి చేరిన 2007 నుండి ఎంతస్థాయిలో స్కామ్ చేసివుంటాడో..అర్థం కాని పరిస్థితి నెలకొందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా పౌరసరఫరాలసంస్థ కార్యాలయం వేదికగా జరిగిన ఆర్థిక లావాదేవీలపై లోతుగా విచారణ జరిపించాలన్న ఆయన ఒక్క నెల్లూరులోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఈ విచారణ జరిపించాలని నాగిరెడ్డిని ఆ లేఖలో కోరారు. అదేవిధంగా పౌరసరఫరాసంస్థ రైతాంగానికి చెల్లించాల్సిన బకాయిలు. .రవాణాఛార్జీలు. .హమాలీల కూలీలు వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

జీజీహెచ్‌లోని సమస్యలను వెంటనే పరిష్కరించాలి

నెల్లూరు అక్టోబర్ 17, ప్రభాతవార్త-వైద్యం జిల్లాకే తలమానికమైన సర్వజన ప్రభుత్వ పెద్దాసుపత్రిలో పేరుకుపోయి ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డివైఎఫ్ఐ నెల్లూరు రూరల్ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఆ ఆసుపత్రి వద్ద రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ నెల్లూరు రూరల్ కమిటీ కార్యదర్శి కండె.కోటేశ్వరరావు మాట్లాడుతూ ఈ ఆసుపత్రికి జిల్లా నలుమూలల నుండి ఎంతోమంది పేదలు నిత్యం వైద్యం కోసం వందల సంఖ్యలో వస్తుంటారన్నారు. ఇక్కడ ప్రభుత్వ వైద్యశాలలో కోట్ల రూపాయల వ్యయంతో అధునాతన భవనాలు నిర్మించిన మౌళిక వసతులు కొరత ఎమ్మారై, సీటీ స్కాన్, అల్ట్రాసౌండ్ స్కాన్, డయాలసిస్ మిషన్ ఉన్నా డాక్టర్లు, సిబ్బంది కొరతతో రోగులు పరీక్షల నిమిత్తం బయటకు వెళ్ళి ఖర్చు పెట్టుకోవాల్సి వస్తుందన్నారు. రోగుల కోసం సహాయంగా వస్తున్న బంధువులు, స్నేహితులు అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ సమస్యలపై డివైఎఫ్ఐ ఉన్నతాధికారులకు వినతిపత్రం ఇచ్చినా ఏలాంటి ఫలితం లేదన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు రమణ, నరసింహ, శ్రీనివాసులు, సతీష్, చైతన్య, తరుణ్, కాజా, అఖిల్, రాజా, కృష్ణయ్య, కిన్నెరకుమార్, ప్రసాద్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

డిఎస్ఆర్ ట్రస్ట్‌లో ఉచిత టైలరింగ్ శిక్షణ

అల్లూరు, అక్టోబరు 17 ప్రభాతవార్త: అల్లూరు నగర పంచాయతీ పరిధిలోని దేవిరెడ్డి శారద ఛారిటబుల్ ట్రస్ట్ నందు సోమవారం మహిళలకు మూడో విడత ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని అల్లూరు ఎస్‌బిఐ బ్రాంచి అసిస్టెంట్ మేనేజర్ రమేష్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అడ్మిన్ మేనేజర్ అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ దేవిరెడ్డి శారద స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో ఇప్పటికే రెండు విడతలుగా ఉచితంగా మహిళలకు టైలరింగ్ శిక్షణను పూర్తి చేశామన్నారు. మూడో విడతలో 34 మంది మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ ఈ రోజు నుండి ప్రారంభించామన్నారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌చార్జ్ రామచంద్రరావు, ట్రస్ట్ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన కరేడు విద్యార్థిని

ఉలవపాడు, అక్టోబరు 17, ప్రభాతవార్త : మండలంలోని కరేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆవుల శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు.ఆదివారం గుడ్లూరు మండలం చేవూరులో జరిగిన సబ్ జూనియర్ బాలికల ప్రకాశం జిల్లా జట్టు ఎంపికలో కరేడు పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న చౌటూరి అమృత ప్రతిభ కనపరిచి జిల్లా జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు. ఈనెలలో చేవూరులో జరిగే రాష్ట్రస్థాయి అంతర్ జిల్లాల బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో పాల్గొంటుందని పాఠశాల ఫిజికల్ డైరక్టర్ ఓగుబోయిన శ్రీనివాసులు తెలిపారు. సోమవారం పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ శ్రీధర్‌రెడ్డి, గ్రామస్తులు విద్యార్థినిని అభినందించారు.

విద్యార్థుల్లో ప్రారంభ స్థాయి నుంచే అభ్యసనాస్థాయి పెంచాలి

జలదంకి,అక్టోబర్17,ప్రభాతవార్త: విద్యార్థుల్లో క్రిందిస్తాయినుంచే అభ్యసనా సామర్థ్యం పెంచాలని ఎం.ఇ.ఒ శ్రీదర్ పిలుపునిచ్చారు.స్తానిక ప్రాథమిక పాఠశాలలో సోమవారం 3,4,5 తరగతులకు భోదించే ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులను ఆయనతో పాటు జలదంకి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొండారెడ్డి ప్రారంభించారు.పిల్లల మనస్తత్వాన్ని గుర్తించి వారిలో వుండే టాలెంట్‌ను వెలికి తీసి సులభతర బోధన అందించాలన్నారు.మొదటి స్పెల్ 17నుంచి20 వతేదీ వరకు,రెండవబ్యాచ్‌కు21నుంచి 26వరకు ఈశిక్షణ వుంటుందని కావున టీచర్లందరు తగువిధంగా సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో బి.వెంకటేశ్వర్లు,దుర్గాప్రసాద్,మీనయ్య,కొండయ్యలు రిసోర్సు పర్సన్‌లగా వ్యవహరించారు.

జగనన్న స్వచ్ఛ సంకల్పం విజయవంతం చేయాలి

ఉదయగిరి అక్టోబర్ 17 ప్రభాతవార్త:ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన స్వచ్ఛ సంకల్ప కార్యక్రమాలను పంచాయితీ కార్యదర్శులు,ప్రజాప్రతినిధులు విజయవంతం చేయాలని ఉదయగిరి మండల ఎంపిపి మూలే పద్మజావినయ్‌రెడ్డి.ఎంపిడిఒ ఐజాక్ కోరారు. సోమవారం స్థానిక మండల అభివృద్ధి కార్యలయం ఆవరణంలో 17 పంచాయితీలకు గాను 42 ట్రైసైకిళ్ళను గ్రామ గ్రీన్ అంబాసిడర్లకు ఎంపిపి పద్మజా వినయ్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గ్రామాలలో చెత్త సేకరణ చేసి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుటకు ప్రభుత్వం ట్రైసైకిళ్లు తడిపొడి చెత్త సేకరణకు బ్లూ,గ్రీన్ టబ్బులు అందజేశారు. గ్రామాల పరిశుభ్రత తామ బాద్యతగా కార్యదర్శులు కృషి చేయాలని అందుకు గ్రామ పంచాయితీ ప్రజా ప్రతినిధులు సహకరించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో సొసైటీ అద్యక్షులు మూలే వినయ్‌రెడ్డి, విఒపిఆర్‌డి మల్లికార్జున , మాజీ మండల కన్వీనర్ సుబ్బారెడ్డి,కార్యదర్శులు అమర్‌నాద్, వెంకటరమణయ్య, గ్రీన్ అంబాసిడర్లు సుబ్బయ్య,కన్నయ్య, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

23న జిల్లా సాగునీటి సలహామండలి సమావేశం

నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 17 ప్రభాతవార్త: జిల్లా సాగునీటి సలహామండలి సమావేశం ఈనెల 23న జరుగనుంది. నెల్లూరులోని జిల్లాపరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో జరిగే ఈ సమావేశంలో జిల్లాలో మొదటిపంట (రబీ)కి సాగునీరు కేటాయింపులపై చర్చించడం..నిర్ణయాలు తీసుకోవడం చేయనున్నారు.

గ్రామ అభివృద్ధి అడుకుంటున్న అధికారులు, నాయకులు

సైదాపురం, అక్టోబరు 17, ప్రభాతవార్త: తమ గ్రామంలో ఎటువంటి అభివృద్ధి జరగకుండా మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శి శారదమ్మ, కొంతమంది స్థానిక నాయకులు అడ్డుకుంటూ దళిత సర్పంచునని అవమానిస్తున్నారని ఓ గ్రామ సర్పంచు ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని మరలపూడి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా జరిగిన, జరగవలసిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై గ్రామ సర్పంచు మోడి రమణయ్య ఆధ్వర్యంలో ఏపీవో మురళి స్థానిక సచివాలయం సమీపంలో సోమవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచు మోడి రమణయ్య మాట్లాడుతూ తాను భారత రాజ్యాంగం చట్టబద్ధంగా ఎన్నుకోబడిన గ్రామ పంచాయతీ దళిత సర్పంచు అయినటువంటి తనను మండల అధికారులు, స్థానిక నాయకులు, పంచాయతీ కార్యదర్శి శారదమ్మ ఎంతో వివక్షకు గురి చేస్తూ మరలపూడి గ్రామంలో ఎటువంటి అభివృద్ధి చేయనీయకుండా అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించిన పనులు తమ ప్రమేయం లేకుండానే చేశారని, వలంటీర్ల నియామక విషయంలో తనకు ఎటువంటి సమాచారం ఇవ్వడంలేదని ఆయన తెలిపారు. ఉపాధి పథకంలో సీనియర్ మేట్‌గా పని చేస్తున్న ప్రసాద్ అనే వ్యక్తిని ఎటువంటి నోటీసులు జారీ చేయకుండా తీసివేశారని, అతని స్థానంలో వేరే వారితో పనులు చేయిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా సచివాలయంలో విధులు నిర్వర్తించే పంచాయతీ కార్యదర్శి శారదమ్మ, సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించకుండా వారిని నచ్చినట్టు వ్యవహరిస్తున్నారని, ఈ విషయమై వారిని ప్రశ్నించగా కేవలం దళిత సర్పంచునని చిన్నచూపు చూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శి మూడు నెలల్లో విధులకు కేవలం 8 రోజులు మాత్రమే బయోమెట్రిక్ వేసి విధులకు హాజరు కాకపోయినా హాజరు మాత్రం వేయించుకున్నారని, ఈ విషయం మండల అధికారులకు తెలిసినా పట్టించుకోలేదని ఆయన తెలిపారు. జిల్లా అధికారులు స్పందించి సర్పంచుకు రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కల్పించాలని ఆయన అధికారులను కోరారు. అనంతరం సీనియర్ మేట్‌గా ప్రసాద్‌ను కొనసాగించాలని 7 మంది వార్డు మెంబర్లతో గ్రామ సర్పంచు తీర్మానం చేసి ఏపీవో మురళికి, పంచాయతీ కార్యదర్శి శారదమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సరైన బోధన అందించేందుకు ఉపాధ్యాయులకు శిక్షణ

సైదాపురం, అక్టోబరు 17, ప్రభాతవార్త: సరైన స్థాయిలో విద్యార్థులకు బోధన బోధించడంపై మండల కేంద్రమైన సైదాపురంలోని సీఆర్ఆర్ కళాశాలలో ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్, ఎంఈవో దయాకర్‌రావు సోమవారం విద్యార్థులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ టీచర్ ఎట్ ద రైట్ లెవల్ కార్యక్రమానికి సంబంధించి 3, 4, 5 తరగతుల విద్యార్థులకు బోధనా విధానాలపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం 17 నుంచి 20వ తేది వరకు నిర్వహించడం జరుగుతుందని, మొదటి రోజు సుమారు 40 మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో దయాకర్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంపై స్పందన కార్యక్రమం

సైదాపురం, అక్టోబరు 17, ప్రభాతవార్త: మండలంలోని గ్రామాల్లో పలు సమస్యల పరిష్కారంపై స్థానిక తహసీల్దారు కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దారు పి.కృష్ణ వివిధ సమస్యలపై ప్రజల వద్ద నుంచి అర్జీలను స్వీకరిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి సోమవారం జరిగే స్పందన కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలు త్వరితగతిన పరిష్కారంపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రధానంగా భూ సంబంధిత సమస్యలు, రహదారి సమస్యలు, తాగునీటి సమస్యలు తదితర సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. ఆయన వెంట ఆర్ఐ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

ఉప్పలపాడులో భూసర్వే

అనంతసాగరం,అక్టోబర్17,ప్రభాతవార్త: అనంతసాగరం మండలం ఉప్పలపాడులో సోమవారం తహసిల్దార్ నరసింహా ఆదేశాల మేరకు డిప్యూటీ తహసిల్దార్ ప్రదీప్ భూ రీ సర్వే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని భూములను పరిశీలించారు. భూసర్వే గురించి రైతులకు డిప్యూటీ తహసిల్దార్ టి.ప్రదీప్ అవగాహన కల్పించారు. భూసర్వే కోసం మండలంలో మూడు బృందాలను ఏర్పాటు చేశామని రైతుల దగ్గర ఉన్న పత్రాలను వారికి అందజేయాలన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశం 21న

ఆత్మకూరు,అక్టోబర్17,ప్రభాతవార్త: ఈనెల 21వ తేదీన ఆత్మకూరు మండల సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపిడిఒ సి.శ్రీనివాసులు తెలిపారు. మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి అధ్యక్షతన మండల సమావేశ మందిరంలో మండల సర్వసభ్యసమావేశం జరుగుతుందని ఎంపిడిఒ తెలిపారు. ఈ సమావేశానికి జడ్పీటిసి సభ్యురాలు పెమ్మసాని ప్రసన్న లక్ష్మి , ఉపాధ్యక్షులు పెంచలరావ్, కంబంశెట్టి ప్రమీల, ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు , గ్రామ రెవెన్యూ కార్యదర్శులు, మండలంలోని వివిధ శాఖల అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని ఆయన కోరారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నెల్లూరు అక్టోబర్ 17 ప్రభాతవార్త-హరనాథపురం: ఏపి టూరిజం ఫీడర్ పరిధిలోని 11కెవి లైన్ మరమ్మత్తుల కారణంగా నేడు పలుప్రాంతాలలో విద్యుత సరఫరా నిలిపివేస్తున్నామని నెల్లూరు టౌన్ వెస్ట్-1 ఏఈ లక్ష్మీబాయ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏకె నగర్ సబ్‌స్టేషన్ పరిదిలోని రామ్‌నగర్, మిలటరీ కాలనీ, టిసిఎస్ నగర్, కొండాయపాళెం గేట్ తదితర ప్రాంతాలలో మంగళవారం ఉదయం 8 గంటలనుండి మద్యాహ్నం 1గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తునామని వినియోగదారులు సహకరించాలని ఆమె కోరారు.

నాడు-నేడు సమీక్షా సమావేశం

విడవలూరు అక్టోబర్ 17 ప్రభాతవార్త: విడవలూరు మండలం ఎంఇఓ నాగేపద్మావతి మండల రిసోర్స్ పర్సన్‌లతో నాడు-నేడు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఎంఇఒ నాగ పద్మావతి మాట్లాడుతు మండలంలోని పలు స్కూల్ భవనాలు నిర్మాణ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులు త్వరితగతిన జరిగేలా చూడాలని అలాగే రేపటి నుంచి నాలుగు రోజులు శిక్షణ శిబిరాలు విడవలూరు హైస్కూల్ నందు జరగనున్నట్లు తెలిపారు.ఈ శిక్షణా శిబిరాలకు ఎంపిక చేయబడిన ఉపాధ్యాయులు తప్పక హాజరుకావాలని తెలియజేశారు. ఈ సమీక్షా సమావేశంలో మండలరిసోర్స్ పర్సన్ పాల్గొన్నారు.

దివ్యాంగుల్ని ఆదుకుంటున్న ఘనత సియం జగన్మోహన్‌రెడ్డిదే

కావలి రూరల్, అక్టోబరు 17 ప్రభాతవార్త దివ్యాంగుల కష్టాలు తెలుసుకొని వారిని అన్ని విధాల ఆదుకుంటున్న ఘనతముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని కావలి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల అధ్యక్షులు పోసిన వెంకట్రావు తెలిపారు. దివ్యాంగులకు మోటార్‌సైకిళ్లను పంపిణీ చేసిన సందర్భంగా కావలి తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా వున్న మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వద్ద పోసిన వెంకట్రావు ఆధ్వర్యంలో సోమవారం జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి దివ్యాంగులు పాలాభిషేకం చేశారు. అనంతరం పోసిన మాట్లాడారు. దివ్యాంగులు ఎక్కడికి వెళ్లాలన్నా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 1750 మోటార్‌సైకిళ్ళను అందజేయడం అభినందనీయమన్నారు.గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి దివ్యాంగుల సమస్యల్ని తీర్చారన్నారు. ఇప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దివ్యాంగుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి సమర్ధవంతంగా అమలు చేస్తున్నారన్నారు. దివ్యాంగులకు వైఎస్ఆర్, జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాల తప్ప ఏ ప్రభుత్వంలో కూడా న్యాయం జరగలేదన్నారు. దివ్యాంగులకు పెన్షన్లు పెంచింది కూడా వారేనన్నారు. రాజకీయ రిజర్వేషన్లు కూడా వారే పెంచారన్నారు. దివ్యాంగులకు కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చేస్తున్న సహకారం మరువలేనిదన్నారు. వారికి ఎల్లవేళలా రుణపడి వుంటామన్నారు. రాబోయే ఎన్నికలల ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని మంచి మెజార్టీతో గెలిపించుకునేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో దివ్యాంగులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు శిక్షణ

బిట్రగుంట, అక్టోబరు 17 ప్రభాతవార్త బోగోలు మండలం విశ్వనాధరావుపేట జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం నాలుగు రోజుల పాటు 3,4,5 తరగతులు బోధించే ఉపాధ్యాయులకు స్థాయిల వారీగా బోధించే విధానంపై శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కోర్సు డైరెక్టర్, మండల విద్యాశాఖాధికారి జయంతిబాబు తెలిపారు. మండలంలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఈ శిక్షణా తరగతులకు హాజరతున్నారని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా శిక్షణ ఉద్దేశాన్ని ఆయన వివరిస్తూ 3,4,5 తరగతులు బోధించే ఉపాధ్యాయులు విద్యార్థులకు తరగతుల వారిగా కాకుండా స్థాయిల వారీగా గుర్తించి వారి స్థాయికి తగ్గట్టు అనుబంధ కృత్యాల ద్వారా బోధించేలా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయులు వంద రోజుల పాటు ఆయా పాఠశాలలో విద్యార్థులకు ఈ విధానంలో బోధించాల్సి వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్‌పర్సన్లు జి.సంజీవ్‌కుమార్, ఇ.చిరంజీవి, ఎ.కిషోర్, సి.హెచ్.రవిబాబులు పాల్గొన్నారు.

భోజన విరామ సమయంలో పీఆర్ ఇంజనీర్ల నిరసన

నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 17 ప్రభాతవార్త న్యాయమైన డిమాండ్ల సాధనకై ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ ఇంజనీర్ల సంఘ సంయుక్త కార్యాచరణ సమితి ఇచ్చిన పిలుపు మేరకు జిల్లావ్యాప్తంగా పంచాయితీరాజ్ ఇంజనీర్లు సోమవారం బోజన విరామ సమయంలో ఎస్ఈ, ఈఈ, డివిజన్ కార్యాలయాలలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. నిరసన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పంచాయితీరాజ్ ఇంజనీర్ల సంయుక్త కార్యాచరణ కమిటీ ప్రతినిధులు జేఏసీ సెక్రటరీ జనరల్ మున్వర్, వైస్‌చైర్మన్ బాబూరావు, ఎం.శ్రీనివాస్, పీఎస్ చంద్రశేఖర్, లోక్‌నాథ్, సుమన, జీవీసత్యనారాయణ, దాసరి శ్రీనివాసరావు, జేఏసీ నాయకులు జీసీవెంకయ్య, ఎస్‌కెరఫీలు ఈ సందర్భంగా మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ ఇంజనీర్ల సంఘ సంయుక్త కార్యాచరణ సమితి ఇచ్చిన పిలుపు మేరకు దశలవారీగా నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా ఈనెల 13 నుండి 15 వరకు నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరు కావడం జరిగిందన్న వారు ప్రస్తుతం బోజన విరామ సమయంలో ఆయా కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. 19వ తేదీ వరకు ఈ నిరసన కార్యక్రమాలు కొన సాగుతాయని...20వ తేదీ విజయవాడలోని పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ చీఫ్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం, 24వ తేదీ నుండి సహాయ నిరాకరణ చేయడం జరుగుతుందన్నారు. 1.10.208-31.05.19 మధ్యకాలంలో జరిగిన ఉపాధిహామీపథకం పనులు, ఎస్‌డీఎఫ్ పనులకు సంబందించి పంచాయితీరాజ్ ఇంజనీర్లపై ఎటువంటి క్రమశిక్షణా చర్యలు తీసుకోకూడదని, ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాల (రైతుబజారోసాకేంద్రాలు, సచివాలయాలు, డిజిటల్‌లైబ్రరీలు) నిర్మాణాలకు సకాలంలో సిమెంట్, స్టీల్ తదితరాలు సరఫరా కాకపోవడం, చేసిన పనులకు బిల్లులు ఇవ్వకపోవడం కారణంగా నిర్దేశించిన గడువులో ఆయా భవనాల నిర్మాణం పూర్తికానందుకు పంచాయితీరాజ్ ఇంజనీర్లకు బాధ్యులను చేయవద్దని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. అలాగే ఎటువంటి విచారణ, తగిన కారణాలు లేకుండా పంచాయితీరాజ్ ఇంజనీర్లపై చర్యలు తీసుకోవద్దని...ఖాళీగా వున్న ఏఈ-ఏఈఈ పోస్టులను తక్షణమే భర్తీచేయాలని...ప్రభుత్వ పనులకు సరఫరా చేస్తున్న సిమెంట్ నిల్వచేసుకొనే గోడవున్లు లేనందున ఆ పద్ధతిని రద్దుచేయాలని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇక శాఖలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు, డేటా ఎంట్రీఆపరేటర్లకు, సాంకేతిక సహాయకులకు ప్రతినెలా సక్రమంగా వేతనాలు చెల్లించాలని..డీఈఈలకు ఆరు నెలలుగా చెల్లించాల్సిన వాహనాల అద్దెలనుచెల్లించాలని..ఏఈ-ఏఈఈలకు ఏడాదిగా చెల్లించాల్సిన ఫిక్స్‌డ్‌టీఏను చెల్లించాలని. .కొత్తగా ఏర్పాటైన జిల్లాలకు ఎస్ఈ,ఈఈ పోస్టులను మంజూరు చేయాలని తాముడిమాండ్ చేస్తున్నా మన్నారు.

ఎన్ఎస్ఆర్ ట్రస్టు ద్వారా రూ.లక్ష ఆర్థికసాయం

కోవూరు,అక్టోబర్17 ప్రభాతవార్త : గడపగపకు కార్యక్రమంలో భాగంగా మండలం వేగూరు గ్రామా నికి చెందిన శివాలయం అర్చకులు ఆర్. వెంకట రమణయ్య గుండె ఆపరేషన్ నిమిత్తం వారి కు టుంబ సభ్యులకు సోమవారం సోమవారం నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా 50 వేల రూపాయలను కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి అందజేశారు. అదేవిధంగా కొడవలూరు మండలం తల మంచి దళితవాడకు చెందిన అభినయ కొంతకాలంగా బాక్ బోన్ వ్యాధితో బాధపడుతుంది.ఈవిషయం తెలుసుకున్న కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి అభినయ ఆపరేషన్ నిమిత్తం ట్రస్టు ద్వారా 50వేల రూపాయలను కుటుంబ సభ్యులకుఅందజేశారు.వారు ప్రసన్నకుమార్‌రెడ్డికి ప్రత్యేకకృతజ్ఞతలు తెలియజేశారు.

సాంకేతిక పద్ధతులపై అవగాహన పెంచుకోవాలి

కోవూరు,అక్టోబర్17 ప్రభాతవార్త : వ్యవసాయ సాగు చేసే రైతులు మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన సాంకేతిక పద్ధతులపై అవగాహన పెంచుకుని సాగు ఖర్చులు తగ్గించుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత తెలిపారు. కోవూరు మండలం పాటూరు , గుమ్మలదిబ్బ గ్రామాల్లో రైతులతో ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం కలుపు మందులు, రసాయనిక మందులను పిచికారి చేసేందుకు డ్రోన్‌లను వాడుకోవడం వలన సాగు ఖర్చులు తగ్గుతాయన్నారు. సోమవారం రైతుభరోసా నాలుగో దఫా రెండవ విడత నిధులు రైతుల ఖాతాలో జమకావడం జరిగిందన్నారు. కోవూరు మండలానికి సంబంధించి సొంత భూమిగల రైతులు 2865 మంది రైతులకు 57.30 లక్షల నిధులు వారి వారి ఖాతాలో జమ కావడం జరిగిందన్నారు. అదేవిధంగా 66 మంది కౌలు రౌతులకు 7.59 లక్షలు నిధులు పడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి ఉన్నారు.

పొదుపు గ్రూపు సభ్యులకు గృహ రుణాలు అందించాలి

కోవూరు,అక్టోబర్17 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న కాలనీల్లో సొంత ఇళ్లు మంజూరైన పొదుపు గ్రూపు సభ్యులకు గ్రూపుల ద్వారా రుణాలు అందించేలా వీఓఏలు, పొదుపు గ్రూపు అధ్యక్షులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సంఘమిత్ర ఏపీఎం వెంకటస్వామి అన్నారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయంలో సోమవారం రుణాల మంజూరు విషయమై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొదుపు గ్రూపులు వారి వారి పరిధిలో ఇంటి కోసం మంజూరైన సభ్యుల వివరాలను తీసుకుని వారికి గ్రూపుల ద్వారా రుణం అందించడమే కాకుండా గృహాలు వేగవంతంగా నిర్మించుకునేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రూపు సభ్యులు కూడా తీసుకున్న రుణాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర అధ్యక్షురాలు సుగుణమ్మ, కార్యదర్శి ధనమ్మ, సీసీలు రాజశేఖర్, శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

గౌస్‌బాషా కుటుంబ సభ్యులను ఆదుకుంటాం

కోవూరు, అక్టోబర్17 ప్రభాతవార్త : తేలికపాటి గొడవలతో హత్యకు గురైన గౌస్‌బాషా కుటుంబ సభ్యులను ఆదుకుంటామని కోవూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి అన్నారు. కోవూరు మండలం నేతాజీ నగర్ ప్రాంతంలో ఆదివారం రాత్రి ఆయన గౌస్ బాషా కుటుంబ సభ్యులను ఓదార్చి తమ సానుభూతి తెలియజేశారు. పార్టీలో మంచి వ్యక్తిగా గౌస్‌బాషాకు పేరు ఉందని, అటువంటి వ్యక్తిని చంపిన నిందితులను పోలీసులు అరెస్టు చేసి వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు కృష్ణ చైతన్య, మల్లారెడ్డి, శ్రీనివాసులు, బాలరవి, విజయకుమార్, సుధాకర్, తదితరులు ఉన్నారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం నేడు

కోవూరు,అక్టోబర్17 ప్రభాతవార్త : కోవూరు మండలం పాటూరు దళితవాడలో నూతనంగా నిర్మించిన వాటర్ ప్లాంట్‌ను సోమవారం ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ లీలాప్రకాష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన 5 లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టిన ఈ వాటర్ ప్లాంట్‌ను మంగళవారం కోవూరు ఎమ్మెల్యే ప్రసన్న కుమా ర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుదన్నారు. ఈ పరిశీలనలో ఆయన వెంట ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జగదీష్ తదితరులు ఉన్నారు.

మూడు చక్రాల వాహనం కోసం దరఖాస్తు చేసుకోవాలి

కోవూరు,అక్టోబర్17 ప్రభాతవార్త: 70 శాతం పైగా వికలాంగత్వం ఉన్న వికలాంగు లు ఆన్‌లైన్ ద్వారా మూడు చక్రాల వా హనాల కోసం ఈ నెల 31 తేది లోగా దర ఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో శ్రీహరి తెలి పారు. కోవూరులోని కార్యాలయంలో సోమ వారం ఆయన మాట్లాడుతూ ఈ వాహనాలు పొందేందుకు 70 శాతం పైగా వికలాంగత్వం ఉండడమే కాకుండా 18 సంవత్సరాల నుంచి 45 సంవత్సరాలు వయస్సు ఎస్ఎస్‌సీ ఉత్తీర్ణత కలిగిన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే వారు ఆధ్యార్ సదరన్ సర్టిఫికేట్ , కుల దృవీకరణ పత్రం, ఆదాయ దృవీక రణ పత్రం, రెండు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో దరఖాస్తు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలి యజేశారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

కోవూరు,అక్టోబర్17 ప్రభాతవార్త : కోవూరు మండలం నేతాజీనగర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు షేక్ గౌస్‌బాషాను కిరాతకంగా హత్య చేసి పెన్నానదిలో పడవేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన గౌస్‌బాషా కుటుంబ సభ్యులను పరామర్శించి తన సానుభూతి తెలియజేశారు. తనకు ఉన్న దాంట్లో ఇతరులకు సాయం చేసే వ్యక్తి గౌస్ బాషా అని , అటువంటి వ్యక్తి హత్యకు గురికావడం తనకు తీరని దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ఈ సందర్భంగా ఆయన వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టీడీపీ నాయకులు రవికుమార్, విజయ్, నరసింహ, శ్రీహరి, నాసిర్, మహ్మద్, వెంకటేశ్వర్లు, మస్తాన్, తదితరులు ఉన్నారు.

వైద్యఆరోగ్యశాఖ డైరక్టర్‌తో బేటీ

నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 17 ప్రభాతవార్త జిల్లా ఎన్‌జిఓ సంఘ అధ్యక్షులు మన్నేపల్లి పెంచలరావు, కోశాధికారి బండారుపల్లి వెంకటేశ్వర్లు సోమవారం విజయవాడలో రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ డైరక్టర్ వి.రామిరెడ్డితో బేటీ అయ్యారు. వైద్యఆరోగ్యశాఖకు సంబంధించిన 143 జిఓపై వారు ఈ సందర్భంగా వైద్యఆరోగ్యశాఖ డైరక్టర్‌తో చర్చించారు.

భూములు పంచాలంటూ కలెక్టరేట్ వద్ద ధర్నా

నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 17 ప్రభాతవార్త రాపూరు మండలం గిలక పాడులో భూస్వాముల ఆక్రమణలో వున్న భూములను విడిపించి అర్హులైన గిరిజనులకు, పేదలకు పంపిణీ చేయాలని అఖిల భారతరైతు-కూలీ సంఘం జిల్లా కమిటీ ప్రతినిధులు సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నాలో పాల్గొన్న పోలయ్య, రమేష్, సీఎస్‌సాగర్, చినఅంకయ్య తదితరులు ఈ సందర్భంగా మాట్లాడుతూ గిలకపాడులోని కొండ పోరంబోకు భూముల ను స్థానిక భూస్వాములు ఆక్రమించి సంవత్సరాల తరబడి సాగుచేస్తున్నా రెవెన్యూ అధికారులు పట్టించు కోవడం లేదన్నారు. 1083, 1084, 1082 సర్వేనెంబర్లలోని ఈ 700 ఎకరాల భూములను భూస్వాముల ఆక్రమణల నుండి విడిపించి అర్హులైన గిరిజనులు, పేదలకు పంపిణీ చేయాలన్నారు. ఈ మేరకు నినాదాలు చేసిన అఖిల భారతరైతు-కూలీ సంఘం ప్రతినిధులు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని స్పందనలో అధికారులకు అందజేశారు.

పన్ను ఎగవేగదారులపై ఫిర్యాదుల కోసం వాట్సాప్ నెంబర్

నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 17 ప్రభాతవార్త తిరుపతి ప్రాంతీయ జీఎస్‌టీ, ఆడిట్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యాలయం పరిధిలోని తిరుపతి, చిత్తూరు, అనంతపురం, శ్రీసత్యసాయి, వైఎస్ఆర్‌కడప, కర్నూలు, నంద్యాల, నెల్లూరు, అన్నమయ్య, ప్రకాశం జిల్లాలలోని వ్యాపారస్థులు..పన్ను ఎగవేతదారులు..అక్రమ వ్యాపారాలపై ఫిర్యాదు చేసేందుకు..సమస్యలు తెలియజేసేందుకు 915470466 వాట్సాప్ నెంబర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు సేల్‌ట్యాక్స్ అడిషనల్ కమీషనర్ కే.నాగేంద్ర, నెల్లూరు డివిజన్ జాయింట్ కమీషనర్ ఏ.రవీంద్రనాథ్‌రెడ్డిలు వేర్వేరు ప్రకటనల్లో తెలియజేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా వుంచడం జరుగుతుందని.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు ప్రకటనలో సూచించారు.

షేక్ షకీలాకు డాక్టరేట్ ప్రధానం

కావలి రూరల్, అక్టోబరు 17 ప్రభాతవార్త కావలి విక్రమ సింహపురి యూనివర్శిటీ పిజి కళాశాలలో కామర్స్ విభాగంలో పరిశోధనా విద్యార్థిని షేక్ షకీలాకు విక్రమ సింహపురి యూనివర్శిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది. కామర్స్ విభాగంలో ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ పబ్లిక్ అండ్ ప్రైవేట్ ఇన్సూరెన్స్ సెక్టార్ ఇన్ ఇండియా విత్ రిఫరెన్స్ హెల్త్ ఇన్సూరెన్స్ ఇన్ నెల్లూరు సిటీ అనే అంశంపై ప్రొఫెసర్ ఆచార్య చిలుమూరి శ్రీనివాసరావు పర్యవేక్షణలో షకీలా పరిశోధన చేసింది. దీంతో సోమవారం విక్రమ సింహపురి యూనివర్శిటీ షకీలాకి డాక్టరేట్ ప్రధానం చేసింది. ఈ సందర్భంగా యూనివర్శిటీ ఉపకులపతి జి.యం.సుందరవల్లి, రిజిస్ట్రార్ డాక్టర్ పి.రామచంద్రారెడ్డి, అధికారులు, కామర్స్ విభాగం అధ్యాపకులు, పరిశోధన విద్యార్థులు షకీలాను అభినందించారు.

పవన్‌కళ్యాణ్‌ను విమర్శిస్తే మంత్రుల్ని, ఎమ్మెల్యేల్ని అడ్డుకుంటాం

కావలి, అక్టోబరు 17 ప్రభాతవార్త జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్‌ను విమర్శించినా, పర్యటనలను అడ్డుకున్నా రాష్ట్రంలో మంత్రుల్ని, ఎమ్మెల్యేలను తిరగకుండా అడ్డుకుంటామని జనసేన పార్టీ నేతలు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. కావలి పట్టణ రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో సోమవారం జనసేన పార్టీ నేతలు మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్, జిల్లా కార్యదర్శి సమ్మన వెంకట సుబ్బయ్య, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి రుషికేష్, పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయివిట్టల్, పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్ పట్టణ అధ్యక్షులు ఆలా శ్రీనాథ్‌లు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజల సమస్యల్ని తెలుసుకొని అధికారుల ద్వారా పరిష్కరించేందుకు మూడు నెలల క్రితం పవన్‌కళ్యాణ్ జనవాణి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. అందులో భాగంగా విశాఖపట్నంలో జనవాణి కార్యక్రమాన్ని వైసిపి నేతలు ఒక పథకం ప్రకారం అడ్డుకున్నారన్నారు. అప్పటికప్పుడు విశాఖపట్నంలో అధికార పార్టీ మంత్రులు "ఫేక్ గర్జన"ను నిర్వ హించారన్నారు. అది అట్టర్ ఫెల్యూర్ అయిందన్నారు.వైసిపి ఫేక్ గర్జన సభ ముగిసిన తర్వాత ఇళ్ళకు వెళ్లాల్సిన నేతలు పనిగట్టుకొని కావాలని పవన్‌కళ్యాణ్‌పై బురదజల్లెందుకు అక్కడికి వచ్చారన్నారు. మంత్రులు రోజా, కొడాలి నాని, జోగి రమేష్‌లు పవన్‌కళ్యాణ్ జనవాణి కార్యక్రమాన్ని భంగం కలిగించేందుకు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారన్నారు. అంతేకాకుండా మంత్రి రోజా వెకిలిగా చేతులు ఊపుతూ వెక్కిరించడం, కవ్వింపుకు పాల్పడటం దుర్మార్గమన్నారు. వైసిపి కార్యకర్తల చేతులకు చీపర్లు ఇచ్చి వారి చేత వైసిపి నేతలపై దాడులు చేయించి జనసేనపై నెట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. పవన్‌కళ్యాణ్ జనవాణికి వైసిపి ప్రభుత్వానికి వణుకుపుడుతుందని తెలిపారు. బాబా సాహెబ్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగానికి ఈ వైసిపి మంత్రులు తూట్లు పొడిచారన్నారు. పవన్‌కళ్యాణ్ ఎంత మందిని పెళ్లి చేసుకుంటే ఈ రాష్ట్రానికి ఏమైనా నష్టమా అని వారు ప్రశ్నించారు. విమర్శించే మంత్రులు వారు కూడా పది పెళ్ళిళ్లు చేసుకుంటే తమకు అభ్యంతరం లేదన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కార్యాలయంపై దాడి చేయించింది ఈ వైసిపి జోగి రమేషేనని దుయ్యబట్టారు. పోలీస్ యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకొని ఈ ప్రభుత్వం నాటకమాడుతుందన్నారు. అర్ధరాత్రి పూట జనసేన పార్టీ నేతల ఇళ్ళ మీద పోలీసులు దాడులు చేసి 307 సెక్షన్‌ను పెట్టి అరెస్ట్‌లు చేయడం అత్యంత దారుణమన్నారు. జనసేన నేతలపై విమర్శలు చేసినా,దాడులకు పాల్పడినా రాష్ట్రంలో మంత్రుల్ని, ఎమ్మెల్యేల్ని తిరగనీయకుండా చేస్తామని హెచ్చరికలు చేశారు. భయపెడితే బెదిరేది లేదన్నారు. వైసిపి చిల్లర చేష్టలకు తలొగ్గేది లేదన్నారు. అరెస్ట్ చేసిన జనసేన నేతల్ని బేషరతుగా విడుదల చేయాలన్నారు. కాబోయే సియం పవన్‌కళ్యాణ్ అని ప్రచారం కావడంతో సియం జగన్‌కు వణుకుపుడుతుందన్నారు. ఈ సమావేశంలో జనసేన నేతలు జి.నాగార్జున, రవి, బి.మస్తాన్, టి.శరణ్, తిరుమలశెట్టి సుధీర్‌బాబు, జి.వెంకయ్య, లక్ష్మణ్, జయరాం, నరేంద్ర తదితరులు పాల్గొని మాట్లాడారు.

రూ.2.40 లక్షలతో బస్సు పాసులు అందజేసిన మాలేపాటి

కావలి, అక్టోబరు 17 ప్రభాతవార్త తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బా నాయుడు 2 లక్షల 40 వేల రూపాయలు ఆర్టీసికి అందజేసి పేద విద్యార్థులకు ఉచితంగా బస్సు పాసుల్ని అందజేశారు. సోమవారం కావలి టిడిపి కార్యాలయంలో ఆర్టీసి డియం రాపూరు శ్రీనివాసులు సమక్షంలో పేద విద్యార్థులకు 2 లక్షల 40 వేల రూపాయల స్వీయ నిధులతో బస్సు పాసులు పేద విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆర్టీసి డియం పూలమాలతో మాలేపాటిని సత్కరించి దాతృత్వాన్ని కొని యాడారు. అనంతరం మాలేపాటి మాట్లాడారు. ఆర్టీసి అధికారుల బృందం గతంలో తనను కలిసి బస్సు పాసుల పంపిణీకి ఆర్థిక సహాయం చేయమని కోరడం జరిగిందన్నారు. బస్సు పాసుల పంపిణీ విద్యార్థుల చదువుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్న భావనతో బస్సు పాసుల్ని అందజేయడం జరిగిందన్నారు. ఆర్టీసి అధికారుల సమక్షంలో ఈ బస్సు పాసులు పంపిణీ చేయడం ఎంతో ఆనందంగావుందన్నారు. ఆర్టీసి వారికి రానున్న రోజులలో ఎటువంటి సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లవేళలా ముందుంటానన్నారు. ఆర్టీసి డియం రాపూరు శ్రీనివాసులు మాట్లాడుతూ మాలేపాటి సుబ్బానాయుడు పేదవిద్యార్థుల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకొని 2 లక్షల 40 వేల రూపాయలు వితరణ చేసినందుకు ధన్యవాదాలు చెబుతున్నామన్నారు. కావలి నియోజకవర్గ పరిశీలకులు షేక్ కరీముల్లా, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరినాయుడు, పార్లమెంటు ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకిప్రసాద్,తెలుగుయువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కుందుర్తి కిరణ్‌కుమార్(చిన్ని),బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతి నిధి ఉప్పుటూరి బాలగురుస్వామి, ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆత్మకూరి నాగరాజు, వాణిజ్య విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి తటవర్తి వాసు, మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ మస్తాన్, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ రఫీఅహ్మద్, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు పి.హనీఫ్, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు అబ్దుల్ రహీం, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు అక్కిలిగుంటసూర్యప్రకాష్,మంచాల ప్రసాద్, శానం హరి, కావేటి చినకోటయ్య, పల్లపుకుమార్, రావినూతల వెంకటేశ్వర్లు,రమణ, పులి రమేష్, గొట్టిపాటి రాము, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జిఆర్‌పి ఔట్‌పోస్టు నూతన భవనం ప్రారంభం

బిట్రగుంట, అక్టోబరు 17 ప్రభాతవార్త విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని బిట్రగుంట జిఆర్‌పి పోలీస్ ఔట్‌పోస్టు నూతన భవనాన్ని నెల్లూరు డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ రైల్వే పోలీస్ మురళీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా గుంతకల్ జిఆర్‌పి ఎస్పీ వేగండ్ల అజిత ఆదేశాల మేరకు కావలి రైల్వే పోలీస్ స్టేషన్, బిట్రగుంట జిఆర్‌పి పోలీస్ ఔట్‌పోస్టు రికార్డులు పరిశీలించి వార్షిక తనిఖీలు నిర్వహించారు. అనంతరం సిబ్బందినుద్దేశించి మాట్లాడుతూ రైళ్ళలోను, రైళ్ళ కోసం ప్లాట్‌ఫామ్‌పై వేచి వున్న ప్రయాణికులకు భద్రత కల్పించే విషయంలో జిఆర్‌పి పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. పోలీస్ సిబ్బంది సమస్యలను కూడా ఆయన అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట నెల్లూరు జిఆర్‌పి సిఐ శ్రీనివాసాచారి, కావలి జిఆర్‌పి ఎస్ఐ అరుణకుమారిలు పాల్గొన్నారు.

అవకాశాలను సద్వినియోగం చేసుకొంటేనే ఉన్నతస్థితి

నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 17 ప్రభాతవార్త వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొంటేనే ఉన్నతస్థితికి చేరగలమని జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు పేర్కొన్నారు. జీవితభీమాసంస్థ (ఎల్ఐసీ) ద్వారా ఇంటర్నషిప్ చేయబోయే విద్యార్థులకు సోమవారం నెల్లూరులోని కస్తూర్బా కళాక్షేత్రంలో నిర్వహించిన అవగాహనా సదస్సుకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవకాశాలను అందుకోవాలని...అందిన అవకాశాలను సద్వినియోగం చేసుకొంటేనే ఉన్నతస్థానాలకు చేరుకోవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ప్రవేశపెట్టిన ఇంటర్నషిప్‌ను డిగ్రీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఉన్నతస్థానాలకు వెళ్లేందుకు ఈ ప్రక్రియను వేదికగా చేసుకోవాలన్నారు. కేవలం ప్రొఫెషనల్ కోర్సులలో మాత్రమే వుండే ఇంటర్నషిప్ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం సాధారణ డిగ్రీ కోర్సులలో కూడా ప్రవేశపెట్టిందన్న చక్రధర్‌బాబు చదివిన చదువు సాఫల్యం కావాలన్న మంచి ఉద్దేశంతో ముఖ్యమంత్రి ముందు చూపుతో ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు. పరిశ్రమల భవిష్యత్తు అవసరాలను ముందుగానే గుర్తించి విద్యార్థులకు ఆయా రంగాలలో ఇంటర్నిషిప్ ఇప్పించడం జరుగుతోందన్న ఆయన ఈ ప్రక్రియలో విద్యార్థులపై ఎటువంటి ఆర్థికభారం పడకుండా చూడడంతోపాటు దాదాపుగా సమీప ప్రాంతాలలోనే వారికి ఇంటర్నషిప్ ఇప్పించడం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా నైట్రోజన్-హైడ్రోజన్ పరమాణువులను విడగొట్టి అమ్మోనియా ఆవిర్భావానికి కారణమైన హెబర్ సిద్ధాంతాన్ని వివరించిన కలెక్టర్ గొప్ప గొప్ప శాస్త్రవేత్తలకు సైతం సాధ్యంకాని ఈ విషయాన్ని హెబర్ అనే సాధారణ ఇంటర్నషిప్ విద్యార్థి ఆవిష్కరించి నోబుల్ ప్రైజ్ పొందాడన్నారు. ఇక ఇన్సూరెన్స్ రంగంలో మేటిగా వున్న భారతీయ జీవితభీమాసంస్థ జిల్లాలో 800 మంది విద్యార్థులకు ఇంటర్నషిప్ ఇచ్చేందుకు ముందుకురావడం అభినందనీయమన్న కలెక్టర్ ఇందుకు వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఆయా విద్యార్థులు ఇంటర్నషిప్‌ను సద్వినియోగం చేసుకొని కుటుంబాలకు అండగా నిలబడాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎల్ఐసీ సీనియర్ డివిజనల్ మేనేజర్ జి.రవికుమార్ మాట్లాడుతూ ఇంటర్నషిప్ విధానం ద్వారా విద్యార్థులలో స్వీయ స్వావలంబన, స్వీయస్థిరత్వం ఏర్పడుతుందన్నారు. విక్రమసింహపురి యూనివర్శిటీ రిజిస్ట్రార్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 10,500 మంది విద్యార్థులకు ఇంటర్నషిప్ ఇచ్చేందుకు వివిధ కంపెనీలు ముందుకురావడం జరిగిందన్నారు. కాగా ఈ కార్యక్రమంలో లీడ్‌డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీకాంత్‌ప్రదీప్, విఎస్‌యు డీన్ డాక్టర్ విజయ, ఎల్ఐసీ అధికారులు పాల్గొన్నారు.

బిజెపి ప్రజాపోరులో వైసిపి అరాచకాల్ని ఎండగట్టాం

కావలి, అక్టోబరు 17 ప్రభాతవార్త కావలి నియోజకవర్గంలో బిజెపి చేపట్టిన ప్రజాపోరు కార్యక్రమాలలో కావలి వైసిపి నేతల అరాచకాలపై ప్రజలకు అవగాహన కల్పించామని బిజెపి కావలి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం తెలిపారు. విజయవాడలో జరిగిన బిజెపి ప్రజాపోరు సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజుకు కావలి నియోజకవర్గ సమగ్ర నివేదికను అందజేసి మాట్లాడారు. కావలి నియోజకవర్గ పరిధిలో పలు చోట్ల ప్రజాపోరు కార్యక్రమాలు విజయవంతం చేశామన్నారు. వైసిపి ప్రభుత్వ అభివృద్ధి నిరోధక ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజాగళం విప్పామన్నారు. కావలి నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమ గ్రావెల్, మట్టి మాఫియా, ఇసుక అక్రమ రవాణా, అసైన్డ్ భూముల ఆక్రమణలు, భూదందాలపై వైసిపి పాలకులను నిలదీయడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమన్నారు. రోడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయన్నారు. నీటి సౌకర్యాలు కల్పించలేదన్నారు. కావలి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గిరిజన, హరిజన ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఈ నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కావలి నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న అక్రమాలు, దౌర్జన్యాలపై, దళితులకు జరుగుతున్న అన్యాయాలపై, భూదందాలపై సమగ్ర నివేదిక బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజుకు అందజేయడం జరిగిందన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షుడుగా మరోమారు గుండ్లపల్లి భరత్‌కుమార్‌ను నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు కందుకూరి వెంకట సత్యనారాయణ, బిజెపి జిల్లా అధ్యక్షులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్, ఉదయగిరి అసెంబ్లీ ప్రజాపోరు కన్వీనర్ రంగారావు, కావలి పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి మందా కిరణ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

ట్రంకురోడ్డులో ఆక్రమణలు తొలగించి ప్రమాదాలు నివారించాలి

కావలి, అక్టోబరు 17 ప్రభాతవార్త కావలి పట్టణ ట్రంకురోడ్డులోని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్, రైతు బజారు, పోస్టాఫీసు, కోర్టు గోడల వద్ద ఆక్రమణలు తొలగించి ప్రమాదాల్ని నివారించాలని కావలి ఉమెన్ ఫోర్స్ కన్వీనర్, విశ్రాంత ప్రధానోపాధ్యాయిని, సామాజిక కార్యకర్త చాకలకొండ శారద డిమాండ్ చేశారు. సోమవారం కావలి ఆర్డీవో, మున్సిపల్ స్పెషలాఫీసర్ శీనానాయక్‌ను కలిసి ఆమె వినతి పత్రం అందజేశారు. అనంతరం మాట్లాడారు. కావలి పట్టణ ప్రధాన రహదారి ఆక్రమణలతో కుంచించుకుపోయిందన్నారు. రోడ్డుకు ఇరువైపుల ఫుట్‌పాత్‌లు లేకపోవడం, ద్విచక్రవాహనాలు, నాలుగు చక్రాల వాహనాలు పార్కింగ్ చేసేందులకు స్థలాలు లేక ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ ప్రాంతంలో రోడ్డుపై రాకపోకలు సాగించాలంటే ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. రైతు బజారు బయట ఆక్రమణలు చేయడంతో పార్కింగ్ అవకాశం లేకుండాపోయిందన్నారు. అలాగే వన్‌టౌన్ పోలీస్ స్టేషన్, ప్రధాన తంతి తపాలా కార్యాలయం గేటులకు ఇరువైపుల సరిహద్దుల గోడలకు ఆనుకొని దుకాణాదారులు రోడ్డు మార్జిన్ దాకా ఆక్రమించారన్నారు. వ్యాపారాలు సాగిస్తున్నారన్నారు. నడిచేందుకు వీలు లేకుండా పోతుందన్నారు. ఏ వాహనం క్రింద పడతామోనన్న భయంతో బజారు పనులు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. అలాగే కోర్టు సరిహద్దు గోడ మీద వాహనాల పార్కింగ్‌కు మాత్రమే రాసి వుందన్నారు. అక్కడ నక్కలోళ్లు చిరువ్యాపారాల దుకాణాలతో రద్దీగా మారిందన్నారు. వీరందరికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. నెల్లూరులో సండ్ మార్కెట్‌కు స్థలం కేటాయించినట్లు ఇక్కడ కూడా ఏర్పాటు చేయాలన్నారు. ద్విచక్రవాహనాలు, నాలుగు చక్రాల వాహనాలకు శాశ్వత పార్కింగ్ ఏర్పాటు చేయాలన్నారు. వన్‌టౌన్ పోలీస్ స్టేషన్, రైతు బజారు, ప్రధాన పోస్టాఫీసు సరిహద్దు గోడల వద్ద పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలని కోరారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

నెల్లూరురూరల్, అక్టోబరు17 ప్రభాతవార్త రూరల్ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు రూరల్ పరిధిలో రెండవ విడత గడపగడపకూ - మనప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం 22వడివిజన్‌లోని రాములవారిగుడి నుండి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో పేదరిక నిర్యూలనే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమన్నారు. రూరల్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని హామి ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. స్థానిక సమస్యలు పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. కార్పోరేటర్ మూలే విజయభాస్కర్‌రెడ్డి తదితర అధికారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమంగా టపాసులు నిలువ చేస్తే కఠినచర్యలు

బుచ్చి అక్టోబర్ 17 ప్రభాతవార్త బుచ్చి సర్కిల్ పరిధిలో అక్రమంగా టపాసులు విక్రయిస్తే చర్యలు తప్పవని సర్కిల్ ఇనస్పెక్టర్ చిట్టేం కోటేశ్వరరావు హెచ్చరించారు. బాణాసంచా విక్రయ లైసెన్స్ కల్గిన దుకాణదారులు మాత్రమే అమ్మాలని, మిగతా ఎవ్వరు విక్రయించినా చట్ట వ్యతిరేఖమేనని అన్నారు. బహిరంగ ప్రదేశాలలో నిర్జేత కొలతలు మేరకు ప్రత్యేకంగా షెడ్లు, దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. ప్రతి షాపు వద్ద సూచనలు చేస్తు బోర్డులను ప్రదర్శనలో ఉంచాలన్నారు. ఎక్కడైనా అక్రమంగా టపాసులు నిలువ చేసినట్లు తెలిస్తే వెంటనే డయల్ 100కు ప్రజలు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రతి ఒక్కరు టపాసులు కాల్చే సమయంలో అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు.

కలెక్టరేట్ స్పందనకు అర్జీల వెల్లువ

నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 17 ప్రభాతవార్త జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జరిగిన స్పందన కార్యక్రమానికి అర్జీలు వెల్లువలా వచ్చాయి. వ్యక్తిగత సమస్యలు పరిష్కరించాలని..సామూహిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారులు ఈ సందర్భంగా అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. జేసీతోపాటు డిఆర్వో వెంకటనారాయణమ్మ, డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరక్టర్ కేవీసాంబశివారెడ్డి ప్రజల నుండి వినతిపత్రాలు స్వీకరించారు. కాగా ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ సీఈఓ చిరంజీవి, డిపిఓ ధనలక్ష్మి, డ్వామా పీడీ వెంకట్రావ్, డిఇఓ రమేష్, డీటీసీ చందర్, సర్వే-ల్యాండ్‌రికార్డు ఏడి హనుమాన్‌ప్రసాద్, బీసీ కార్పోరేషన్ ఈడీ బ్రహ్మానందరెడ్డి, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు, పంచాయితీరాజ్ ఎస్ఈ సుబ్రమణ్యం, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరక్టర్ రమాదేవి, గిరిజన సంక్షేమశాఖాధికారి పరిమళ, దివ్యాంగుల సంక్షేమశాఖ ఏడి నాగరాజకుమారి, మెప్మా పీడీ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం డబ్బులు చెల్లించాలంటూ వినతి ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలుకేంద్రాలకు ధాన్యం తోలిన తమకు అందుకు సంబంధించి చెల్లించాల్సిన రూ. 4 కోట్ల రూపాయలు ఇకనైనా చెల్లించాలని ఉలవపాడు మండలం వీరేపల్లికి చెందిన రైతులు స్పందనకు వినతిపత్రం అందజేశారు. ఆర్‌బీకేలకు ధాన్యం తోలిన తమకు అయిదు నెలలుగా డబ్బులు రాలేదన్న వారు దీనితో తిరిగి పంటలు సైతం సాగుచేసుకోలేని దుస్థితిలో వున్నామన్నారు.

తరగతులు కొనసాగించాలంటూ వినతి వేగూరులోని ప్రాథమిక పాఠశాలకు చెందిన 3, 4, 5 తరగతులను వేగూరు జెడ్పీ హైస్కూల్‌లో విలీనం చేయవద్దని కోరుతూ అక్కడి విద్యార్థులు-తల్లితండ్రులు స్పందనకు వినతిపత్రం అందజేశారు. వేగూరు జెడ్పీహైస్కూల్ ప్రధానరోడ్డు పక్కనేవుందని..ఇసుకరీచ్ నుండి భారీ వాహనాలు ఆ రోడ్డుపై తిరుగుతున్నందున పిల్లలు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి వున్న నేపథ్యంలో ప్రాథమిక పాఠశాలలోనే ఆయా తరగతులు నిర్వహించాలని వారా వినతిపత్రంలో కోరారు.

బీసీలకు రుణాలిప్పించాలంటూ వినతి బీసీలకు రుణాలిప్పించాలని కోరుతూ బిజెపి ఓబీసీమోర్చా అధ్యక్షులు ముక్కు రాధాకృష్ణగౌడ్ స్పందనకు వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలోని 140కిపైగా బీసీ కులాలు 60 శాతానికి పైగా జనాభాతో వున్నా చాలీచాలని సంపాదనతో అభివృద్ధికి ఆమడ దూరంలో వున్నారని ఆ వినతిపత్రంలో పేర్కొన్న ఆయన బీసీలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు విరివిగా రుణాలిప్పించాలన్నారు. అదేవిధంగా నిరుద్యోగ బీసీ యువతకు పరిశ్రమల ఏర్పాటుకు రుణాలిప్పించాలన్న ముక్కు రాధాకృష్ణగౌడ్ నెల్లూరులోని బీసీభవన్‌ను త్వరితగతిన పూర్తిచేయడంతోపాటు బీసీ స్టడీసర్కిల్ ఏర్పాటుచేయాలని ఆ వినతిపత్రంలో కోరారు.

నిధులు రికవరీ చేయాలంటూ వినతి పొదుపుగ్రూప్‌లో వుంటూ రుణం తీసుకొని ఆ రుణం చెల్లించకుండా మరో గ్రూప్‌లో లీడర్‌గా చేరిన సుహాసిని నుండి నిధులు రికవరీ చేయాలని..ఆమెకు సహకరిస్తున్న మెప్మా అధికారి సుమలతపై చర్య తీసుకోవాలని కోరుతూ శ్రీసాయిలక్ష్మి పొదుపు గ్రూప్ సభ్యులు స్పందనకు వినతిపత్రం అందజేశారు. సుహాసిని తీసుకున్న రుణం తిరిగి చెల్లించకపోతుండడంతో గ్రూపులోని సభ్యులమంతా ఇబ్బందులు పడుతున్నామని..ఈ విషయమై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా మెప్మా అధికారులు పట్టించుకోవడం లేదని వారా వినతిపత్రంలో పేర్కొన్నారు.

టిడ్కో గృహాల సమస్యలపై వినతిపత్రం టిడ్కో గృహాలకు సంబందించిన సమస్యలపై ముస్లిమ్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులు స్పందనకు వినిపత్రం అందజేశారు. టిడ్కో గృహాలకై దరఖాస్తు చేసుకొని డబ్బులు చెల్లించిన వారిలో కొంతమందికే గృహాలు కేటాయించారన్న వారు, రుణాలిచ్చిన బ్యాంక్‌లు గృహాలు రానివారి అకౌంట్ల నుండి డబ్బులు కట్ చేస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో వీరికి గృహాలు కేటాయించడమో..లేకపోతే కట్టిన డబ్బులు వెనక్కి ఇప్పించడమో చేయాలన్నారు.

నెల్లూరు జిల్లా రగ్బీ సబ్ జూనియర్ బాలబాలికల ఎంపిక

పొదలకూరు అక్టోబర్ 17 ప్రభాతవార్త పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలురు పాఠశాల యందు నెల్లూరు జిల్లా రగ్బీ సబ్ జూనియర్ బాలబాలికల జట్ల ఎంపిక సోమవారం జరిగింది. నెల్లూరు జిల్లా రగ్బీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎంపికలో బాలుర విభాగం నందు సుమారు 40 మంది బాలికల విభాగం నందు 35 మంది వివిధ మండలాల నుండి పోటీలకు హాజరు అవడం జరిగింది. ఈ ఎంపికైన వారు ఈనెల 22,23,24, తేదిల యందు ప్రకాశం జిల్లాలో జరుగు 7 రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. ఈఎంపికలో బాలికల జట్టుకింద ఎస్ .హరిణి,ఎ వాణి, ఎస్.బాను ప్రియ, ఎ .ప్రణవీ, టి .సంతోషిని, ఎం.ఈశ్వరమ్మ,టి .కుసుమకుమారి,పి .జాహ్నవి, డి .మీనాక్షి, సిహెచ్ ఇస్మిత,ఎస్ .రాజసుస్మిత,ఎం.శివలాస్య,బాలుర జట్టు నందు జి కుమార్ శంకర్, జి .దిలీప్,ఎం శ్రీదర్, బి హరికృష్ణా,వి నీతిష్ ,ఎస్.కె ఫిరోజ్, పి .జోయల్ , ఎస్‌కె షరిప్, సిహెచ్ మోక్షజ్ఞా,పి మోహిత్‌సాయి, సర్దార్,ఎం రూబేన్,పి.శ్రీనివాసులు ఈ ఎంపికకు ముఖ్య అతిథులుగా బాలుర ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు అనీల్‌కుమార్ మరియు రఘు అసోసియేషన్ సభ్యులు పోతురాజు రమేష్,నాగినేని శ్రీదర్, వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్‌రెడ్డి,విజయ్‌కుమార్ వంశీపాల్గొన్నారు.

రక్తదానం ఆరోగ్యానికి ఎంతో మంచిది

కావలి, అక్టోబరు 17 ప్రభాతవార్త రక్తదానం ఆరోగ్యానికి చాలా మంచిదని అద్వి ఫౌండేషన్ వ్యవస్థాపకులు బెజవాడ ప్రసన్నకుమార్ తెలిపారు. అద్వి ఫౌండేషన్ రెండో వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని కావలి రెడ్‌క్రాస్ రక్తనిధిలో సోమవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఒకరి రక్తదానం ముగ్గురు వ్యక్తుల్ని కాపాడుతుందన్నారు. రక్తదానం వల్ల ఎన్నో ఉపయోగాలు వున్నాయన్నారు. ఫౌండేషన్ అధ్యక్షులు దామా మల్లికార్జున మాట్లాడుతూ 31 మంది రక్తదానం చేయడం ఎంతైనా అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు యోగానంద, షఫి, విజయ్‌కుమార్, అభిసాగర్, భార్గవ్, బాలకృష్ణ, సాయి, జగదీష్‌లు పాల్గొన్నారు.

రైతుల ఖాతాల్లో రూ.10,98,0,500 జమ

తోటపల్లివార్త,అక్టోబరు 17 ప్రభాతవార్త రాష్ట్ర ప్రభుత్వం వైయస్ఆర్ రైతు భరోసా ద్వారా ఈసంవత్సరం 20-22-23 సంవత్సరాలకు గాను రెండో విడత తోటపల్లి గూడూరు మండలంలో 4,730 మంది రైతులకు వారి బ్యాంకు ఖాతాల ద్వారా రూ.10,98,0,500 ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జమ చేసినట్లు తోటపల్లి గూడూరు మండల వ్యవసాయాధికారిని గీతాకుమారి సోమవారం తెలిపారు.

సచివాలయ సిబ్బందికి పనిభారం తగ్గించండి

చేజర్ల,అక్టోబర్17,ప్రభాతవార్త: సచివాలయ సిబ్బందికి పనిభారం తగ్గించాలని చేజర్ల మండల వ్యవసాయ సహాయకులు పేర్కొన్నారు. సోమవారం చేజర్ల వ్యవసాయ శాఖ కార్యాలయం ఎదుట తూర్పుగోదావరికి చెందిన సుభాష్‌చంద్రవర్మకు సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లాకు చెందిన సుభాష్‌చంద్రవర్మను అధికారులు యాప్‌లో నమోదు , ఇకెవైసి , ఇ-క్రాప్, వేళాపాళా లేని వెబెక్స్‌లు నిర్వహించడం వంటి కార్యక్రమాల వలన తీవ్రంగా వత్తిడికి లోనై ఆత్మహత్యకు పాల్పడ్డ విషయం అందరికి తెలిసిందేనన్నారు. రైతులు గ్రామాల్లో లేకుండా పట్టణాల్లో పిల్లల చదువుకోసం వెళ్ళి నివా సాలుంటున్నారని, వారికి ఫోన్‌లు చేసి పట్టణాల్లోని వారి ఇళ్ళవద్దకు వెళ్ళి వేలిముద్రలు వేయిస్తున్నా ఇంకా ఏం చేస్తున్నారంటూ ప్రతిరోజూ రాత్రి 7-30నుంచి 9గంటల వరకు వెబ్బెక్స్‌లు నిర్వహించి వేధిస్తున్నారని వారు వాపోయారు. సంబంధిత అధికారులు ఇకనైనా స్పందించి వ్యవసాయ సహాయకులకు పనిభారం తగ్గిం చాలని వారు విజ్ఞప్తి చేశారు. అధికారుల చేసే వత్తిళ్ళకు మనస్థాపం చెందకుండా గుండెధైర్యంతో ముం దుకెళ్ళాలని వ్యవసాయ సహాయకులను కోరారు. మండలంలోని అన్ని సచివాలయాల వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

దసు సుబ్బరామయ్య నివాళులు అర్పించిన పోలంరెడ్డి

కొడవలూరు అక్టోబర్ 17 ప్రభాతవార్త : కొడవలూరు మండలం, దామేగుంట గ్రామ పంచాయితీ మాజీ సర్పంచ్, టీడీపి నాయుకుడు దసు సుబ్బరామయ్య మృతి చెందిన కారణముగా సోమవారం వారి స్వగృహం ఆయన చత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించినారు, అనంతరం వారి కుమారులను కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో చెంచల బాబు యాదవ్, మండల కన్వీనర్ కోటంరెడ్డి అమరేంద్రరెడ్డి , స్థానిక నాయకులు మని, చైతన్య, భాస్కర్ పాల్గొన్నారు.

విద్యుత్‌షాక్‌కు గురై వ్యక్తి మృతి

సీతారామపురం,అక్టోబర్17,ప్రభాతవార్త:సీతారామపురంలో విద్యుత్‌షాక్‌కు గురై వ్యక్తి మృతిచెందిన సంఘటన సోమవారం సీతారామపురంలో చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాలమేరకు సీతారామపురం గ్రామానికి చెందిన ఎం.చినకాశయ్య(35) పడమటి వీధి సమీపంలో మునగచెట్టుఎక్కి కాయలు కోస్తుండ"గా ఒక్కసారిగా చెట్టుకొమ్మ విరిగి విద్యుత్ తీగలమీద పడి కరంటుషాక్‌కు గురై మృతిచెందారన్నారు. గమనించిన స్తానికులు వెంటనే అయనను ప్రాదమిక ఆరోగ్యకుఏంద్రానికి తరలించారు. అతను అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతునికి భార్య,కుమారుడు కలరు కూలిచేసుకుంటేగాని పూట గడవని ఆకుటుంబంలో తీవ్ర విషాదచాయలు అలుము కున్నాయి. ఆకుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని స్తానికులు కోరుచున్నారు.

పనులలో నాణ్యతాప్రమాణాలు పాటించాలి

సీతారామపురం,అక్టోబర్17,ప్రభాతవార్త: సీతారామపురం మండలంలో మనబడి నాడు,నేడు పదకంలో భాగంగా పలు పాఠశాలలో చేపడుతున్న నిర్మాణపనులలోనాణ్యతాప్రహాణాలు విధిగా పాటించాలని ఎం.ఇ.ఒ మస్తాన్‌వళి పేర్కొన్నారు. ఆయన సోమవారం బసినేనిపల్లి,నూతివారికొట్టాలు పాఠశాలలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్టాడుతూ పనులను త్వరితగతిన పూర్తిచేయాల న్నారు. అలాగే నూతివారికొట్టాల గ్రామంలో జరుగుతున్న పనులు నత్తనడకన సాగుతున్నాయని నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన పూర్తిచేయాలని సూసించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అంజయ్య, ఏడుకొండలు ఇంజనీరింగ్ అసిస్టెంటులు ప్రవీణ్‌కుమార్,జాన్స్‌న్,విద్యాకమిటి చైర్మన్లు పాల్గొన్నారు.

ఆక్రమించిన చర్చి నిర్మాణాలు ఆపాలి

కలువాయి అక్టోబర్ 17 ప్రభాతవార్త మండలంలోని ప్రభుత్వ భూములను ఆక్రమించి యదేచ్ఛగా నేర్మిస్తున్న చర్చి నిర్మాణాలను తక్షణం ఆపాలని భారతీయ జనతా యువమోర్చ నాయకులు కలువాయి హిందు ధర్మ పరిరక్షణ సమితి నాయకులతో కలిసి కలువాయి తహసిల్దారుకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెవైఎం తిరుపతి పార్లమెంట్ జిల్లా ఉపాధ్యాక్షులు కారుమంచి నరేష్ మాట్లాడుతు కలువాయి మండలంలో పలు గ్రామాలలో ఎటువంటి అనుమతులు లేకుండా చర్చి నిర్మాణాలను శరవేగంగా సాగిస్తున్నారని ఈ చర్చిలు కట్టే ప్రాంతాలలోఒక్క క్రైస్తవ కుటుంబం కూడా నివశించి లేదని ఇలాంటి ప్రాంతాలలో చర్చి నిర్మాణాలు చేపట్టేది ఎందుకు అంటు ఆయన ప్రశ్నించారు. తహసిల్దారు దృష్టికి తీసుకొని వచ్చి వెంటనే ఈ నిర్మాణాలను ఆపిచేందుకు తాము కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో రాకి ,మన్మద, రాణా ప్రాతాప్,మల్లికార్జున,సురేష్,బిజెవైఎం కార్యకర్తలు,కలువాయి హిందు ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు పాల్గొన్నారు.

తోటపల్లి గూడూరుకు మంత్రి కాకాణి

తోటపల్లిగూడూరు,అక్టోబరు 17 ప్రభాతవార్త రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మంగళవారంనాడు తోటపల్లి గూడూరు మండలంలో పర్యటించనున్నారు. తోటపల్లి గూడూరులో గడపగడ పకు మన ప్రభుత్వం కార్యక్రమాన్నిమంగళవారం సాయంత్రం 4గంటలకు మంత్రి హాజరు కాను న్నారు. ఎంపీడీవో హేమలత తెలిపారు. మండలంలో మంత్రి పర్యటన రెండు రోజుపాటు ఉంటుందని ఎంపిడివో తెలిపారు.

జగనన్న విద్యాదీవెన,వసతి దీవెన రెన్యూవల్‌కు దఖాస్తు చేసుకోండి

నెల్లూరుటౌన్,అక్టోబరు 17 ప్రభాతవార్త 2022-2023 విద్యా సంవత్సరానికి గాను జగన్న విద్యాదీవెన,జ